
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 12 | ది. 7-3-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## విశాఖ-విజయవాడ 'మెట్రో'పై చర్చలు ఫలప్రదం: చంద్రబాబు



**న్యూఢిల్లీ, మార్చి 6 (వార్తాప్రభ) :** విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమైనట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. దిల్లీలో ఆయన కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు తెలిపారు. ఈమేరకు చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఏపీకి సహకరిస్తున్నందుకు ఖట్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం ప్రపంచ చరిత్ర

### విశాఖపట్నంలో మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణకు హాజరైన సీఎం చంద్రబాబు

- నా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి
- ప్రపంచం పోకడలపై అధ్యయనం చేసి ఇటువంటి పుస్తకం తెలుగులో రాయడం అద్భుతం
- సమాజానికి మంచి పుస్తకాన్ని అందించినందుకు అభినందనలు
- వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు...అప్పుడూ, ఇప్పుడూ అలాగే ఉన్నారు
- ప్రజలు మెచ్చుకునే ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ విధానాలు
- నిర్మలా సీతారామన్ ప్రయాణం స్ఫూర్తి దాయకం...భారత్‌ను బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో ఆమె కృషి ప్రశంసనీయం
- తెలుగుజాతి అగ్రభాగాన ఉండాలన్నదే నా ఆశయం..భారీ లక్ష్యాలను సాధించి రాష్ట్ర భవిష్యత్‌ను మార్చాలన్నది నా కల - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





**విశాఖపట్నం,మార్చి 6 (వార్తాప్రభ) :** కొన్నివేల సంవత్సరాల మానవ పరిణామ క్రమాన్ని, ప్రపంచ చరిత్రను పుస్తక రూపంలో తెలుగులో రచించడం అద్భుత ప్రయత్నం. చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకం రాస్తారని నేను అనుకోలేదు. స్వతహాగా రచయిత కానటువంటి రచయిత దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఎవరూ రాయని విధంగా పుస్తకాన్ని రాశారు. ప్రతి ఇల్లు, ప్రతి లైబ్రరీలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఉండాలి. సమయం దొరికినప్పుడు నేను కూడా ఈ పుస్తకం పూర్తిగా చదువుతాను. నాటి ఆచారాలు, ఆహారపు అలవాట్లు, వ్యవసాయం వంటి అంశాలను పుస్తకంలో పొందుపరిచారు. లోతుకు వెళ్లి, సాధించాలనే తపన ఉంటేనే పుస్తకం రాయడం సాధ్యం అవుతుంది. యుద్ధాలు, సామ్రాజ్యాల ఆవిర్భావం, మత పెద్దల పెత్తనాలు, ఖండాల విభజన, బానిస వ్యవస్థ, అభివృద్ధి.. ఇలా ఏ విషయాన్ని వదిలిపెట్టకుండా ఈ పుస్తకంలో వెంకటేశ్వరావు ప్రస్తావించారు. భాష కళలు, వాస్తు, శిల్పం, భూ సంస్కరణలు, సామాజిక న్యాయం, భూస్వామ్య వ్యవస్థ, రాజులతో పాటు ఏపీలో ప్రజాపాలన గురించి కూడా వివరించారు. అచ్చుయంత్రం, సాంకేతిక విప్లవం, భవిష్యత్తులో ఏం జరుగుతోందో కూడా ముందుగానే ఊహించి తెలిపారు. ఇలాంటి మంచి పుస్తకం రాసిన వెంకటేశ్వరావును అభినందిస్తున్నాను. పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆత్మీయ సమ్మేళనంగా ఉంది. మా కుటుంబం నుంచి మంచి రచయిత అధ్యయనం చేసి పుస్తకాన్ని సమాజానికి అందించారు' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాజీమంత్రి, ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం విశాఖపట్నం లోని గీతం యూనివర్సిటీలో నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



**నా తోడల్లుడు వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి..** దగ్గుబాటి వెంకటేశ్వరరావు నాకు తోడల్లుడు. మా కుటుంబంలో ఒక విశిష్టమైన వ్యక్తి. ప్రతి అంశాన్ని లోతుగా ఆలోచిస్తారు. మేమిద్దరం ఒక స్ఫూర్తినిచ్చే ఎన్టీఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్నాం. ఎన్టీఆర్ మాకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించేవారం. వెంకటేశ్వరరావు డాక్టరు... డాక్టరు చేశాక ప్రాక్టీస్ చేయాలి. కానీ మంత్రిగా ఉండి(నవ్వుతూ) డాక్టర్‌గా ప్రాక్టీస్ చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. అందరం ఏదో ఒకచోట తిరగాలని అనుకుంటాం గానీ పుస్తకం రాయాలని అనుకోం. మా కుటుంబంలో వెంకటేశ్వరరావు రిలాక్స్‌గా, జోవియల్‌గా ఉంటారు. ఇటీవల నన్ను కలిసినప్పుడు ఆయన్ను చూసి కొన్ని అనుమానాలను గురించి ప్రస్తావించాను. ఏ విధంగా సమయం గడిపి సంతోషంగా ఉంటున్నారని ప్రశ్నించాను. దానికి వెంకటేశ్వరరావు సమధానం చెప్తూ....ఉదయం బ్యాడ్మింటన్ ఆడుతాను, పిల్లలతో కాసేపు ఆడుకోవడం, స్నేహితులతో మాట్లాడటం, సాయంత్రం ఇంట్లో పిల్లలకు కథలు చెప్పి నిద్రపోతానని చెప్పారు. పేకాట కూడా ఆడతానని(నవ్వులు చిందిస్తూ) చెప్పారు. ఇప్పటికి వెంకటేశ్వరావు 5 పుస్తకాలు రాశారు. మొదటి పుస్తకం ఒక చరిత్రలో కొన్ని నిజాలు అని రాశారు. తర్వాత తెలుగువారి చరిత్ర-వేర్పాటువాదం, ప్రపంచతత్వం-నాయకత్వం, ప్రపంచ దేశాలు -పాలనా వ్యవస్థల అనే పుస్తకాలు రచించారు. ఇప్పుడు ప్రపంచ చరిత్ర పుస్తకం రాశారు. అగ్రదేశాలన్నీ యువరక్తం లేక బాధపడుతున్నాయి. టెక్నాలజీ ఉంది.. కానీ ఆపరేట్ చేసే మనుషులు లేని పరిస్థితి తలెత్తింది. కానీ భారతదేశం అదృష్టదేశం. మన దేశానికి కావాల్సినంత యువశక్తి ఉంది. చరిత్రను సృష్టించే అదృష్టం భారతదేశానికి వచ్చింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు..**'1978లో నేను, వెంకయ్య నాయుడు ఎమ్మెల్యేలుగా మొదటిసారి గెలిచాం. అప్పటికీ ఇప్పటికీ ఆయన పవర్ తగ్గలేదు... పంచులు పెరుగుతున్నాయి. ఎప్పుడూ అచ్చతెలుగులో మాట్లాడుతుంటారు. చిన్నకుంటుంబలో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి అయ్యారు. గీతం యూనివర్సిటీని గతంలో కూల్చాలని చూశారు. ఎంవీవీస్ మూర్తి ఒక చరిత్ర సృష్టించారు. గీతం యూనివర్సిటీని ఎందుకు నెలకొల్పాల్సి వచ్చిందని ఒకసారి అడిగాను. మా రెండో అబ్బాయికి కాలేజీలో సీటు ఇవ్వలేదు... అందుకే మంచి వ్యవస్థను పెడతాను అని ఛాలెంచ్ చేసి గీతం యూనివర్సిటీని పెట్టానని ఆయన నాకు చెప్పారు.' అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

**ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి సిద్ధంగా లేను**

ఆర్థిక సంస్కరణలు 1991లో వచ్చాయి. మాజీ ప్రధాని పీవీ నరసింహరావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. గతంలో అమెరికా బెస్ట్ అనేవారు... ఇప్పుడు ఇండియన్స్ బెస్ట్ అంటున్నారు. అందులో తెలుగువారు అగ్రభాగాన ఉన్నారు. అశ్రద్ధ లేకుండా కష్టపడితే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాకారమవుతుంది. నాలోని ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి నేను సిద్ధంగా లేను. నాలో ఓవర్ కాన్ఫిడెన్స్ ఉందని వెంకయ్యనాయుడు అన్నారు... ఓవర్ కాన్ఫిడెన్స్ మాత్రమే కాదు... బలమైన నమ్మకం ఉంది. దేశాన్ని మోదీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలనుకున్నప్పుడు నా తెలుగుజాతి అగ్రభాగాన ఉండాలన్నది నా ఆశయం.' అని సీఎం ఉద్ఘాటించారు.

# తెలంగాణ కేబినెట్ లో కొత్త మంత్రులు.. పదవుల మార్పు



**హైదరాబాద్,మార్చి 6 (వార్తాప్రభ) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్తున్నారు. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ, ముఖ్య పదవుల భర్తీపై ఏఐసీసీ తాజా వ్యూహంతో ముందుకెళ్తోంది. సామాజిక సమీకరణాలను, సీనియార్టీని దృష్టిలో ఉంచుకుని కొత్త జాబితా సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ భవిష్యత్తు చర్యలపై అధిష్టానం దృష్టి సారించగా, రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో కీలక నిర్ణయాలకు ఆమోదం లభించే అవకాశముంది.

**-కీలక చర్చలు.. కీలక నిర్ణయాలు..** ఈ మధ్యాహ్నం సీఎం రేవంత్ పార్టీ సీనియర్ నేత జానా రెడ్డి ఇంటికి వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీ కేంద్రంగా తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ, పదవుల ఖరారు, పార్టీ-ప్రభుత్వంలో సమతుల్యతకు చర్యలు చేపట్టనున్నారు. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరు స్థానాలతో పాటు డిప్యూటీ స్పీకర్ పదవి, చీఫ్ విప్, కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకంపై అధిష్టానం స్పష్టమైన దిశలో ముందుకు సాగుతోంది. లంబాడా వర్గానికి డిప్యూటీ స్పీకర్ పదవి, నల్గొండ జిల్లాకు ఉప సభాపతి హోదా దక్కే అవకాశమున్నట్లు సమాచారం.

**ఎవరికీ ఏ పదవి?**

**చీఫ్ విప్:** రంగారెడ్డి జిల్లాకు చెందిన రెడ్డి వర్గానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యేకు అవకాశం.

**మైనార్టీ మంత్రి:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఓ నేతకు అవకాశం.

**నల్గొండ జిల్లా మంత్రి:** మరో నేతకు అవకాశం, అయితే వర్గ సమీకరణాల ఆధారంగా చివరి నిర్ణయం.

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా:** ఇప్పటికే హామీ ఇచ్చిన సీనియర్ నేతకు మంత్రివర్గంలో చోటు.

**సామాజిక సమీకరణాలు - కీలక మార్పులు..** ఏఐసీసీ సూచనల మేరకు ఇద్దరు బీసీ నాయకులను మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నేతకు అవకాశం దక్కుతుండగా, నిజామాబాద్ నుంచి ఓ సీనియర్ నేతకు తిరిగి మంత్రిపదవి లభించనుంది. అదిలాబాద్ నుంచి దళిత వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఖరారైంది. మొత్తంగా, ఇద్దరు బీసీలు, ఇద్దరు రెడ్డి వర్గానికి చెందిన వారు, ఒక మైనార్టీ, ఒక దళిత వర్గానికి చెందిన నేత మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకోనున్నారు. ఇక నామినేటెడ్ పదవుల్లోనూ సామాజిక సమీకరణాలను పాటిస్తూ నియామకాలు చేయనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ పర్యటనలో అన్ని అంశాలకు అధిష్టానం నుంచి ఆమోదం పొందే అవకాశమున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# త్వరలో ఉచిత ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ ప్రారంభం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- 10 నుంచి దరఖాస్తుల స్వీకరణ



**అమరావతి,మార్చి 6 (వార్తాప్రభ) :** మెగా డీఎస్సీ నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో త్వరలో ఉచిత ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ నెల 10 తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ కు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఇంటి వద్ద నుంచే ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ కోచింగ్ పొందవొచ్చునన్నారు. బీసీ, ఈబ్ల్యూఎస్ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులన్నారు. అభ్యర్థులు టెట్ లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఎంతమందికైనా ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణివ్వడానికి తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ జిల్లాలకు చెందిన జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులను సంప్రదించాలని ఆ ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

# నేడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న కె.నాగబాబు



**మంగళగిరి,మార్చి 6 (వార్తాప్రభ) :** శాసన సభ్యుల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా కె.నాగబాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా నామినేషన్ దాఖలుకు అవసరమైన పత్రాలను పార్టీ కార్యాలయంలో సిద్ధం చేశారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది శాసనసభ్యులు సంతకాలు చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, లోకం నాగ మాధవి, ఆరణి శ్రీనివాసులు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, అరవ శ్రీధర్ , బత్తుల బలరామకృష్ణ, పంతం నానాజీ సంతకాలు చేశారు.


### గ్రామ పంచాయతీ కార్యాలయం, మొర్సుమిల్లి, మైలవరం మండలం

**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం.03/2025 ది.07-03-2025

ఎన్.టి.ఆర్.జిల్లా, మైలవరం మండలం మొర్సుమిల్లి గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్టు లేబర్ సప్లయ్ నిమిత్తం అనుభవం గల ఏజన్సీ లేదా సప్లయ్ దారుల నుండి 2025-26 ఆర్థిక సం॥రము అనగా (ది:01-04-2025 నుండి 31-03-2026వ తేది వరకు) ఈ దిగువ షెడ్యూల్ లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది:12-03-2025వ తేది మధ్యాహ్నం గం॥2.00ని॥లకు సీల్డ్ టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని మరియు వారి అనుమతి పొందిన వారు స్వీకరించబడును. టెండర్ దాఖలు చేయు వారు నిర్ణత టెండర్లు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్లు దారుల సమక్షము లో అదే రోజు మధ్యాహ్నం గం॥3.30ని॥లకు అప్పటి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. టెండరు షరతులు, ఇతర వివరములుకి పంచాయతీ కార్యాలయం పని చేయు వేళ యందు పంచాయతీ కార్యదర్శి ని అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచి నీటి సరఫరా నిర్వహణ మరియు వీధి దీపాలు నిర్వహణ పనులు-1 | 01.04.2025 నుండి 31.03.2026 | రూ.2000/- |

గమనిక :
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

సం॥ కె.పి.వి. అంకబాబు
పంచాయతీ కార్యదర్శి, మొర్సుమిల్లి గ్రామ పంచాయతీ

### గ్రామ పంచాయతీ కార్యాలయం, పుల్లూరు, మైలవరం మండలం.

**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం.03/2025 ది.07-03-2025

ఎన్.టి.ఆర్.జిల్లా, మైలవరం మండలం పుల్లూరు గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్టు లేబర్ సప్లయ్ నిమిత్తం అనుభవం గల ఏజన్సీ లేదా సప్లయ్ దారుల నుండి 2025-26 ఆర్థిక సం॥రము అనగా (ది:01-04-2025 నుండి 31-03-2026వ తేది వరకు) ఈ దిగువ షెడ్యూల్ లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది:12-03-2025వ తేది మధ్యాహ్నం గం॥ 11.00 ని॥లకు సీల్డ్ టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని మరియు వారి అనుమతి పొందిన వారు స్వీకరించబడును. టెండర్ దాఖలు చేయు వారు నిర్ణత టెండర్లు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్లు దారుల సమక్షము లో అదే రోజు మధ్యాహ్నం గం॥12.30ని॥లకు అప్పటి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. టెండరు షరతులు, ఇతర వివరములుకి పంచాయతీ కార్యాలయం పని చేయు వేళ యందు పంచాయతీ కార్యదర్శి ని అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచి నీటి సరఫరా నిర్వహణ మరియు వీధి దీపాలు నిర్వహణ పనులు-1 | 01.04.2025 నుండి 31.03.2026 | రూ.2000/- |

గమనిక :
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

సం॥ కె.పి.వి. అంకబాబు
పంచాయతీ కార్యదర్శి, పుల్లూరు గ్రామ పంచాయతీ


# విద్యతోనే మహిళల అభివృద్ధి

- మంత్రులు నిమ్మల, సవిత, అనిత, సంధ్యారాణి
- రాష్ట్ర సచివాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు
- పాల్గొన్న మంత్రులు
- మహిళల అభివృద్ధే అన్న ఎన్టీఆర్, చంద్రబాబు లక్ష్యం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ప్రతి తల్లీ పోలీసే : హెూం మంత్రి అనిత
- మహిళలే మహారాణులు : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి





**అమరావతి,మార్చి 6 (వార్తాప్రభ) :** విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆడ బిడ్డల చదువును ప్రోత్సాహించాలని రాష్ట్ర మంత్రులు ఎస్.సవిత, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ఏపీ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు హాజరై ప్రసంగించారు. మహిళలకు, ఉద్యోగినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆడపడుచులకు ఆస్తి లో సమాన హక్కు కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందేలా ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఎటువంటి హామీ లేకుండా రూ.10 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నారన్నారు.

**ఆడ పిల్లల విద్యను ప్రోత్సహిద్దాం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత..** విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆడ బిడ్డల విద్యను ప్రోత్సహిద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు మహిళల ఆర్థికాభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కుతో పాటు రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ ప్రాధాన్యమిచ్చారన్నారు. మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబునాయుడు అని, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మగ బిడ్డలను క్రమ శిక్షణతో పెంచాలని, నైతిక విలువులు పెంపొందించేల్లా రామాయణ, మహా భారతం బోధించాలని సూచించారు. ఆడ బిడ్డలు ధైర్యంగా ఇంటి నుంచి బయటకెళ్లేలా కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**ప్రతి తల్లీ పోలీసే... : హెూం మంత్రి అనిత..** కుటుంబాన్ని నడిపే క్రమంలో ప్రతి తల్లీ పోలీసులా వ్యవహరించాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. ప్రస్తుతమున్న పరిస్థితుల నేపథ్యంలో మగ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంటిలో స్త్రీలను గౌరవించినట్లే బయట స్త్రీలతోనూ సభ్యతతో మెలిగేలా చూడాలన్నారు. తల్లిదండ్రుల కష్టం పిల్లలకు తెలిసినట్లు పెంచితేనే, వారికి జీవితం పట్ల బాధ్యత ఏర్పడుతుందన్నారు. మగ పిల్లలను నైతిక విలువులతో పెంచుతూనే, ఆడ బిడ్డలకు స్వేచ్ఛగా, నిర్ణయాలు తీసుకునేలా తీర్చిదిద్దాలన్నారు.

**మహిళలే మహారాణులు : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి..** ఆడపడుచులకు గౌరవ మర్యాదలు పెంచుతూ, మహిళల విద్యకు ప్రాధాన్యమిచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొనియాడారు. ఈనాడు మహిళలు ఐఎఎస్ లుగానూ, ఐపీఎస్ లుగానూ, ఇతర ఉన్నతాధికారులుగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారంటే ఆనాడు అన్న ఎన్టీఆర్ మహిళా విద్యకు ప్రాధాన్యమివ్వడం వల్లేనన్నారు. ఏజెన్సీల్లో హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను స్థాపించారన్నారు. ఆడబిడ్డలను ఆంక్షలతో కాకుండా మగ పిల్లలతో సమానంగా పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళలే మహారాణులని కొనియాడారు. ఉద్యోగం చేసే చోట వేధింపులు, అవమానాలు ఎదురైతే తక్షణమే తమకు ఫిర్యాదు చేస్తే, న్యాయం చేస్తామని మంత్రి సంధ్యారాణి అభయమిచ్చారు. కార్యక్రమం అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి మంత్రులు సవిత, అనిత, గుమ్మిడి సంధ్యారాణి సెల్ఫీ తీసుకున్నారు. వారంలో ఒక రోజు ఇంటిలోనూ, విధుల్లోనూ చేనేత వస్త్రాలు ధరించాలని, చేనేతలకు అండగా నిలవాలంటూ మహిళా ఉద్యోగులను మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళ ఉద్యోగినుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. వైదురీదేవి, ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మణకుమారి, సెక్రటరీ సుస్మిత, ఇతర సభ్యులు రాజేశ్వరి, నాగ లలితా దేవి, సునీత, శారదతో పాటు వివిధ శాఖలకు ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధ్యానం తో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు

● స్పిరిచ్యువల్ టాబ్లెట్స్ అకడమిక్ సీఈఓ శ్రీదేవి ● కవులూరు సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ● ముగిసిన 41 రోజుల మండల ధ్యాన సాధన



**జి.కొండూరు,మార్చి 6 (వార్తాప్రభ) :** ధ్యానం , జ్ఞానం ద్వారా ఆలోచనా విధానం మార్చుకుని సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని స్పిరిచ్యువల్ టాబ్లెట్స్ అకడమిక్ సీ ఈ ఓ శ్రీదేవి(వైజాగ్) పేర్కొన్నారు.బ్రహ్మర్షి పితామహ పత్రీజీ మార్గదర్శకత్వంలో ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలోని కవులూరు పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూమెంట్ ఆధ్వర్యంలో చెరుకూరి వేంకటేశ్వరరావు-లక్ష్మీ , చెరుకూరి శ్రీనివాసరావు -రజని దంపతుల పర్యవేక్షణలో గ్రామంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన 41 రోజుల మండల ధ్యాన సాధనలో భాగంగా 41వ రోజు ముగింపు కార్యక్రమానికి స్పిరిచ్యువల్ టాబ్లెట్స్ అకడమిక్ సీ ఈ ఓ శ్రీదేవి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె ధ్యానం ,జ్ఞానం యొక్క ఆవశ్యకతను తెలియచేశారు.నేటి ప్రపంచంలో ఆర్థిక సమస్యలు, ప్రాపంచిక(లౌకిక, భూసంబంధమైన,రోజువారీ) సమస్యలు,సాంఘిక సమస్యలు నుంచి ధ్యానం చేసి తెలుసుకున్న జ్ఞానం ఆచరణలో పెట్టటం వలన అనుభవజ్ఞానం గా చేసుకుని సులభంగా బయట పడవచ్చు అని తెలియజేశారు.

# శాసన మండలిలో యాదవ సామాజిక వర్గానికి స్థానం కల్పించండి.

● అఖిల భారత యాదవ మహాసభ పామర్రు నాయకుల డిమాండ్.





**పామర్రు,మార్చి 6 (వార్తాప్రభ) :** ఏం.ఎల్. ఏ.ల నుంచి జరుగుతున్న శాసనమండలి ఎన్నికలలో యాదవ సామాజిక వర్గానికి స్థానం కల్పించాలని పామర్రు నియోజక వర్గ అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కోరారు. స్థానిక టౌన్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఈ రోజు ఉదయం నిర్వహించిన విలేకరుల సమావేశం లో వీరు మాట్లాడారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గౌరిపర్తి నాగబాబు యాదవ్ మాట్లాడుతూ ఈ నెలాఖరుకు ఐదుగురు ఎమ్మెల్సీలు పదవి విరమణ చేస్తుండగా వీరిలో ఇద్దరు యాదవ సామాజికవర్గానికి చెందిన వారే ఉన్నారని తెలిపారు.ఈ రెండు స్థానాలు తిరిగి యాదవ సామాజిక వర్గానికే కేటాయించాలని కోరారు.కాళీ అవుతున్న శాసన మండలి ఎన్నికలలో ఒకటి కృష్ణా జిల్లాకి తప్పని సరిగా ఇవ్వాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ను కోరారు .గడిచిన శాసనసభ ఎన్నికలో తమ సామజిక వర్గానికి ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా కేటాయించలేదని గుర్తుచేశారు.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలో మెజారిటీ యాదవులు కూటమి ప్రభుత్వానికే మద్దతు పలికారని చెప్పారు .ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి నేతలు ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కృష్ణ జిల్లాలో యాదవులకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని వారు కోరారు. గతంలో జిల్లా నుంచి బచ్చుల అర్జునుడు ఏం.ఎల్. సి. గా ప్రాతినిధ్యం వహించారని, దూరదృష్టవశాస్తు అయన మరణించిన ఆ సీటు కూడా ఆ నాడే వేరే వారికి కేటాయించారని,ఈసారి తప్పక టి. డి.పి.లో చురుకైన యాదవ నేత కు ఏం.ఎల్. సి.టిక్కెట్ ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో యాదవ నాయకులు కొలుసు సుధాకర్ ,మూడే శివశంకర్ ,జొన్నలగడ్డ సురేష్ ,రామారావు ,వెంకట్ ,మదిరామయ్య తదితరులు పాల్గొన్నారు .

# రానున్న మున్సిపల్ ఎన్నికలపైనే దృష్టి పెడదాం

● ఎమ్ఎల్ సి ఎన్నికల కృతజ్ఞత సభ లో బొడ్డు వేణుగోపాలరావు



**పెడన,మార్చి 6 (వార్తాప్రభ) :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం పట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల కు గురువారం కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి పట్ల పట్టభద్రుల కు వున్న విశ్వసనీయతకు ఈ విజయం అద్దం పడుతుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. మరో ఏడాదిలో మున్సిపల్ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో అన్ని వార్డులలో టీడీపీ నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో బీసీ ఎస్సీ లకు రుణాలు మంజూరుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్థానిక సచివాలయలకు అందేలా నాయకులు చూడాలని కోరారు రాబోవు కాలంలో పార్టీ సంస్థాగత కమిటీలు అన్ని వార్డులలో,పట్టణ పరిధిలో జరుగుతాయని తెలిపారు పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యాం (హోన్ను) మాజీ కౌన్సిలర్లు ఇమ్మడి నాగ పోతారావు బెజవాడ నాగరాజు ప్రధాన కార్యదర్శి వహాబ్ ఖాన్ జితేంద్ర కమ్మగంటి వెంకటేశ్వరరావు వరుదు రామకృష్ణ మట్టా నాని, వీణం శ్రీనివాస్ హామీదుల్ల తదితర నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలి

● శ్రీశ్రీ స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించిన ఎస్ఐ కె.సతీష్ కుమార్



**జి.కొండూరు,మార్చి 6 (వార్తాప్రభ) :** బాలికలు ధైర్యంగా ఉండాలని,విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ కే.సతీష్ కుమార్ అన్నారు.జి.కొండూరు పోలీస్ స్టేషన్ లో గురువారం శ్రీశ్రీ స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.యుక్త వయసులో ఉన్న మహిళలపై ఎలాంటి లైంగిక వేధింపులు జరిగిన ధైర్యంగా వాటిని ఎదుర్కోవాలని చూసించారు.పోలీసులకు సమాచారం ఇస్తే బాలికలు మహిళల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎట్టి పరిస్థితుల్లో పేర్లు బయటికి వ్యక్తపరచబోమని,రహస్య విచారణ జరుపుతామని భయపడవలసిన అవసరం లేదన్నారు.అనంతరం స్టేషన్లో ఉన్న కమ్యునికేషణ వివరాలు లాకప్స్ తదితర వాటిని విద్యార్థులకు చూపించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ రాఘవయ్య, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల రాబడి సుమారు తొమ్మిది లక్షలు

● ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు



**కృత్తివెన్ను,మార్చి 6 (వార్తాప్రభ) :** దేవాదాయ ధర్మాదాయ శాఖ మచిలీపట్నం ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు సమక్షంలో కృత్తివెన్ను గుడిదిబ్బలో కొలువైయున్న శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారు మరియు శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వార్ల హుండీలను తెరచి లెక్కించగా రూ.3,64310 /- మరియు ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 1 వరకు సత్యనారాయణ స్వామి వార్ల మహాశివరాత్రి మహోత్స వాల్లో స్వామివారికి భక్తులు అభిషేకం టికెట్లు, ప్రత్యేక దర్శనం, అంతరాలయ దర్శనం, , కానుకలు మొదలగు వాటి వలన మొత్తంరూ5,22,458/- మొత్తం వెరసి 8,86 768/- రూపాయలు ఆదాయముగా వచ్చినదని గత సంవత్సరం ఆదాయంరూ 7,66 ,159/- రూపాయలు కాగా, గత సంవత్సరం కన్నా రూ 1,20,609/- రూపాయలు అధిక ఆదాయం వచ్చినదని ఒక ప్రకటనలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శింగనపల్లి శ్రీనివాసరావు తెలియపరిచారు

# అందుబాటులోకి గ్రామపంచాయతీ వాట్సాప్ సేవలు

● సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



**విస్సన్నపేట,మార్చి 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వాట్సప్ ద్వారా సమస్యలు తెలుసుకుని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించే లక్ష్యంగా వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. స్పందన బాగుండదని ఆమె చెప్పారు. అదే రీతిన సమస్యల పరిష్కారం యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు, బోర్లు మరియు రిపేర్లు, వాటర్ టాపులు, టాప్ డ్రైనేజీ పారిశుద్ధ్యం దోమల నివారణ ఏ సమస్య అయిన పన్నులు వసూలుతో పాటు గ్రామ పంచాయతీ నిధులతోనే చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈవో పి ఆర్డి హరికృష్ణ కుమార్,వార్డ్ మెంబర్ షేక్ షాహినా కరిమా వైసిపి నాయకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్

**పిఠాపురం, మార్చి 6 (వార్తాప్రభ) :** ఈనెల 8వ తేదిన పట్టణంలోని 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు కాంప్లెక్స్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఏ.వాసంతి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.దీనిలో భాగంగా విచారణలో ఉన్న కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొనే వీలు కక్షిదారులకు కల్పించబడుతుందని ఆమె సూచించారు. కావున కక్షిదారులు ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజీ పడతగినటువంటి సివిల్, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్సు కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, కుటుంబ తగాదాలుకు సంభందించిన కేసులు, అలాగే పీఎల్సీ కేసులు ఈ జాతీయ లోక్ అదాలతో పరిష్కరించుకొని తమ యొక్క విలువైన సమయాన్ని, డబ్బుని వృధాకాకుండా సత్వర న్యాయం పొందగలరని ఆశిస్తున్నట్లు ఆమె మీడియా పూర్వకంగా కోరారు.

# ఇండియన్ బ్రిలియంట్ అవార్డు సాధనకు అభినందనలు

● శ్రీ సిద్ధార్థ అధినేత మేడా మోహనరావు




**విస్సన్నపేట,మార్చి 6 (వార్తాప్రభ) :** రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఐ బి ఓ పోటీ పరీక్షలలో స్థానిక శ్రీ సిద్ధార్థ ఎలైట్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి బహుమతులను పొందటంతో శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత మేడా మోహనరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మరియు . బెస్ట్ కరస్పాండెంట్ అవార్డు దీప్తి మేడా కు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ అవార్డును హైదరాబాద్ లోని శ్రీ త్యాగరాయ గానసభలో ఒలిపియాడ్ సంస్థ అవార్డులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచిన వై జనిత్, జిల్లా స్థాయి విజేతలుగా నిలిచిన ఎన్ శ్రీరాం , టి అభిరామ్ చారి లు అవార్డులు అందుకున్నారు

# మిక్కిలి యేసేపు కుటుంబానికి లంక లితీష్ ఆర్థిక సహాయం



**మైలవరం,మార్చి 6 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని చంద్రబాబునగర్ లో నివాసముంటున్న ఆదాంపురం మాలపల్లి సంఘానికి చెందిన మిక్కిలి యేసేపు (యేసు )బుధవారం రాత్రి ఆకస్మికంగా చనిపోయారు.తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ మృతిచెందిన యేసేపు కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం యేసేపు కుటుంబానికి లంక లితీష్ రూ.5000 లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,మార్చి 6 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో బీసీ నాయకులు రాము ఇంట జరిగిన వివాహ వేడుకలో వైసీపీ పెద్దలు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, తిరువూరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ రెడ్డి శేషగిరిరావు, బీసీ నాయకులు కోట శ్రీనివాసరావు తదితరులు ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

# విప్, ఎమ్మెల్యే సౌమ్య సౌజన్యంతో ఆసుపత్రి అభివృద్ధికై కృషి - చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు



**నందిగామ,మార్చి 6 (వార్తాప్రభ) :** స్థానిక దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ నందు కంటికి సంబంధించి పరీక్షలు నిర్వహించేందుకు ఆటో రిఫ్రిక్టే మీటర్ మరియు ట్రయల్ బాక్స్ ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరుచు కోవలసినదిగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు కోరారు .గురువారం సుమారు 1,80,000/ రూపాయల విలువగల కంటి పరీక్ష సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరెన్టెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో రిఫ్రిక్టో మీటర్ మరియు ట్రయల్ బాక్స్ ఏర్పాటుకై కృషిచేసిన చైర్మన్ వేపూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటి విభాగం వైద్యులు స్వప్న, శేషు కుమారి ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ ట్రెజరీలో రూ 1.70కోట్ల ప్రజాధనం దారిమళ్ళిందా ?

● కాగ్ నివేదికతో అప్రమత్తమైన ఆర్థిక శాఖ !

● రెండు రోజులుగా కొనసాగుతున్న రికార్డుల పరిశీలన !



**అవనిగడ్డ,మార్చి 6 (వార్తాప్రభ) :** అవనిగడ్డ సబ్ ట్రెజరీలో ఆడిట్ నివేదిక ఆధారంగా రూ కోటి డబ్బై లక్షల ప్రజాధనం దారిమళ్ళిన ఉదంతం కంట్రోలర్ అండ్ ఆడిటింగ్ జనరల్ (కాగ్) పరిశీలనలో వెలుగు చూసిందన్న ప్రచారం స్థానికంగా కొన్ని వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.జిల్లా ట్రెజరీ అధికారులు వరుసగా రెండో రోజు స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించడం ప్రజాధనం స్వాహా అయిందనే ప్రచారానికి బలం చేకూర్చుతున్నాయి.కొన్ని వర్గాల్లో తీవ్రచర్చనియాంశమైన స్వాహా పర్వానికి సంబంధించి ప్రచారంలో ఉన్న వివరాలిలావున్నాయి. 62 సంవత్సరాలు దాటిన పెన్షనర్లకు ప్రభుత్వం అందించే కమిటేషన్ బిల్లుల చెల్లింపులో కొన్ని నకిలీ బిల్లులతో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఆర్థిక మోసం ఆడిట్ నివేదిక పరిశీలనలో గుర్తించిన కాగ్ సెక్రటేరియట్ ఆర్థిక శాఖకు నివేదిక అందించిందని, వెంటనే స్పందించిన ఆర్థిక శాఖ అధికారులు జిల్లా ట్రెజరీ అధికారులను విచారణకు ఆదేశించడంతో సంభందిత అధికారులు అవనిగడ్డ సబ్ ట్రెజరీ కార్యాలయంలో రికార్డుల తనిఖీ చేస్తున్నట్లు తెలుస్తోంది.కాగ్ నివేదికతో వెలుగులోకి వచ్చిన ఒక కోటి డబ్బై లక్షల అవకతవకల విషయాన్ని అధికారులు ఎలా ముగిస్తారన్నది తేలాల్సిఉంది.

# విజయవంతం గా ముగిసిన మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు

● విజేతలకు 8 న బహుమతులు ప్రదానం. ● మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి. ● ఎన్జీజివో నేతలు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్.









**విజయవాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎన్జీజిఓ రాష్ట్ర మహిళా విభాగం నిర్వహిస్తున్న క్రీడలకు పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగుల నుంచి అనూహ్య స్పందన లభించిందని గతం లో ఎన్నడూ లేనివిధంగా అన్ని శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పోటీలలో పాల్గొని ప్రతిభ ను ప్రదర్శించారని ఏపీ ఎన్జీజీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, ఏ .విద్యాసాగర్ తెలిపారు. స్థానిక ఇందిరా గాంధీ స్టేడియం,దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియం గాంధీ నగర్ ఎన్జీజీవో హోం లో 4,5,6 తేదీలలో మూడు రోజులపాటు మహిళా ఉద్యోగుల ఆటలు పోటీల నిర్వహించడం జరిగిందన్నారు. మహిళా ఉద్యోగులకు మానసిక ధైర్యం, ఆహ్లాదకర జీవితం అవసరమని ఇందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్ అత్యాక్షరి షటిల్ బ్యాట్మింటన్ చెస్ కేరమ్స్ వ్యాసరచన పాటలు నృత్య పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజైన ఈనెల 8న విజయవాడ ఎన్జీవో హోం లో జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, కమిషనర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ రేఖ రాణి , శ్రీ షరీన్, మహిళా విభాగం నాయకురాలు నిర్మల కుమారి మాధవి రాజ్యలక్ష్మి తదితరుల ఆధ్వర్యం లో బహుమతులు ప్రదానం చేస్తారని మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు .

# మత్స్యకారులకు కేటాయించిన నిధులను అభివృద్ధికి ఉపయోగించాలి




**కాకినాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి బడ్జెట్లో కేటాయించిన 54 కోట్ల రూపాయలను మత్స్యకార సంఘాల అభివృద్ధికి, వారి సంక్షేమానికి వినియోగించాలని మత్స్యకార సంఘ నాయకులు కోరారు. గురువారం కాకినాడలోని జిల్లా మత్స్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు బలసాడి రంగారావు అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మత్స్య సహకార సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మత్స్యశాఖ డిఎఫ్ఓ కే కరుణాకర్ రావు, స్టేట్ ఫిషర్ మెన్ సొసైటీ కన్వీనర్ అంపోలు సత్యనారాయణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నెయిలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేడపాడు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేపల వ్యాపారం చేసుకునే మత్స్యకారులకు వాహనంతో పాటు ఐస్ బాక్స్ బదులుగా హీరో హోండా, ఐస్ బాక్సను 75% సబ్సిడీపై మంజూరు చేయాలని కోరారు. సముద్ర జలాల కాకుండా వేరే చోట్ల వేట చేసుకునే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో బృతి ఇవ్వాలని సూచించారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్లో ఆప్కాబ్ బంకును జిల్లా మత్స్య సహకార సంఘానికి ఇచ్చేలా తీర్మానం చేశారు. ఇంకా మత్స్యకార నాయకులు సూచించిన అంశాలపై చర్చించారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**నందిగామ,మార్చి 6 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కేతవీరునిపాడులో వేంచేసి ఉన్న శివాలయంలో ఉత్సవ విగ్రహం ప్రతిష్ట కార్యక్రమానికి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరు అయిన సందర్భంగా నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు గురువారం గ్రామంలోని ప్రాచీన దేవాలయమైన సంగమేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్సవ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు,రూరల్ అధ్యక్షుడు గంట వెంకట్రావు, ముక్కపాటి నరసింహారావు. మురుమూరు శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సెకండియర్ విద్యార్థినికి చుక్కెదురు

**మూడు నిమిషాల ఆలస్యం అవడంతో పరీక్ష హాల్లోకి అనుమతించని కాలేజ్ యాజమాన్యం**

**కుత్బుల్లాపూర్ మార్చి 6 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ చింతల్ కె వెంకన్న జూనియర్ కాలేజ్ లో ఇంటర్ సెకండ్ ఇయర్ మొదటి పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థినికి చుక్కెదురయింది పరీక్ష కేంద్రానికి మూడు నిమిషాలు ఆలస్యంగా రావడంతో కాలేజీ యాజమాన్యం విద్యార్థిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించలేదు, దీంతో ఆ విద్యార్థిని పరీక్ష రాయకుండానే వెనుదిరిగింది వివరాల్లోకి వెళితే సూరారం కాలనీకి చెందిన ఓ విద్యార్థిని గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్ష మొదటి రోజు కావడంతో ఇంటి నుంచి బయలుదేరింది మార్గమధ్యలో ట్రాఫిక్ జామ్ కావడంతో పరీక్షా కేంద్రానికి మూడు నిమిషాలు ఆలస్యంగా వెళ్ళింది. రూల్స్ ప్రకారం విద్యార్థులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సూచించిన సమయానికి పరీక్ష కేంద్రానికి హాజరవాల్సి ఉంది. కానీ ఆ విద్యార్థిని మార్గమధ్యలో ట్రాఫిక్ లో చిక్కుకోవడంతో పరీక్ష కేంద్రానికి సమయానికి రాలేకపోయింది. దీంతో కాలేజీ యాజమాన్యం ఆ విద్యార్థినిని పరీక్ష కేంద్రంలోకి అనుమతికించకపోవడంతో విద్యార్థిని పరీక్షా రాయకుండానే వెనుద్రిగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఉచిత ఫ్రెష్ కార్డ్‌తో మహిళల ప్రయాణాన్ని సరసమైనదిగా మార్చిన ఫ్రెష్ బస్



**హైదరాబాద్, మార్చి 6 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మార్చి 7 మరియు 8 తేదీలలో తమ అన్ని మార్గాల్లో ఫ్రెష్‌బస్ లో ప్రయాణించే మహిళలకు ఉచిత ఫ్రెష్ కార్డులను అందిస్తోన్న ఫ్రెష్‌బస్. ఈ ఆఫర్ ఫ్రెష్‌బస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకునే మహిళలకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా, వారు తమ తదుపరి 10 ట్రిప్పులలో ప్రతిదానికీ రూ. 50 తగ్గింపు పొందగలరు. ఫ్రెష్‌బస్ ఫ్రెష్ కార్డ్ తరచుగా ప్రయాణించేవారికి ప్రతి ప్రయాణంలో పొదుపును అందిస్తుంది. అందువల్ల, క్రమం తప్పకుండా ప్రయాణించే వ్యక్తులకు తాజా కార్డు మరింత ప్రయోజనకరంగా మారుతుంది.

మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఫ్రెష్‌బస్ మహిళల కోసం ప్రత్యేకంగా ఫ్రెష్ కార్డును తీసుకువచ్చింది. మార్చి 7, 8 తేదీలలో ప్రయాణించే మహిళలకు ప్రత్యేకంగా ఫ్రెష్ కార్డులను అందించగలరు. దీని ద్వారా వారు తరువాత ఆరు నెలల పాటు చేసే 10 ట్రిప్పులపై రూ. 500 తగ్గింపు (ఒక్కో ట్రిప్పుకు రూ. 50 తగ్గింపు) పొందగలరు. ఈ ఆఫర్ Freshbus.com మరియు ఫ్రెష్‌బస్ యాప్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఫ్రెష్‌బస్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సుధాకర్ రెడ్డి చిర్రా మాట్లాడుతూ, "ఫ్రెష్‌బస్ ప్రజలకు రవాణాను అందించడమే కాదు, వారి మాట వింటుంది. మహిళా ప్రయాణికుల నుండి అభిప్రాయాలను తీసుకోవడం ద్వారా, వారి ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి మేము గణనీయమైన చర్యలు తీసుకున్నాము. 24/7 మహిళా హెల్ప్‌లైన్‌ను ప్రారంభించాము. మహిళలకు ఇంటర్‌సిటీ ప్రయాణాన్ని మరింత సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళలకు వారి ప్రయాణాన్ని మరింత సరసమైనదిగా చేయడానికి మేము ఉచిత ఫ్రెష్ కార్డ్ అందిస్తున్నాము" అని అన్నారు. ఫ్రెష్‌బస్ ఇప్పటివరకు 6.5 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించింది. ఈ ప్రయాణీకులలో, 1.94 లక్షలు అంటే 30% మంది మహిళలు. గతంలో ఫ్రెష్‌బస్ లో ప్రయాణించే ప్రతి నలుగురు ప్రయాణికులలో ఒకరు మహిళ కాగా నేడు, ప్రతి ముగ్గురు ప్రయాణీకులలో ఒకరు మహిళ. ఇది సంస్థ సేవలపై మహిళలకు పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది

# శిల్పారామం లో "నేపథ్య ప్రదర్శన"

**వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న హస్తకళాకారులు**



**–శేరిలింగంపల్లి,మార్చి 6 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారు తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర హస్తకళల క్లస్టర్ అభివృద్ధి పథకం కింద డెవలప్మెంట్ అఫ్ హ్యాండీక్రాఫ్ట్స్,మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్,న్యూ ఢిల్లీ వారి సౌజన్యం తో గురువారం నుండి పది రోజుల " నేపథ్య ప్రదర్శన" ( థీమాటిక్ ఎక్సహిబిషన్) ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ,బీహార్, వెస్ట్ బెంగాల్,జమ్మూ మరియు కాశ్మీర్ రాష్ట్రాలకి చెందిన 50 మంది హస్తకళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.బొబ్బిన్ లేస్ స్టేషన్ ఘనపూర్,పామ్ లీఫ్ క్రాఫ్ట్, కలంకారీ,ఇమిటేషన్ జ్యువలరీ,కార్పెట్స్,క్రాస్ స్టిచ్ క్రాఫ్ట్,మట్టి పాత్రలు తయారు చేయడం,జర్దోసి,బంజారా సూది పని,లక్క గాజులు,చెరియల్ స్క్రోల్ పెయింటింగ్ వంటి ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.ఈ ప్రదర్శన ప్రారంభోత్సవానికి హ్యాండీక్రాఫ్ట్స్ డిపార్ట్ మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ సువర్చలా,ఏపీఐటీసిఓ సీఈఓ విజయ్ సి ఓభాన్,ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ శ్రీనివాస రఘు మరియు శిల్పారామం జనరల్ మేనేజర్ నర్సింహులు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు.33 మంది మహిళా హస్తకళాకారులు పాల్గొన్నారు.

# సింగరేణి స్కూల్ విద్యార్థులకు సూపర్ ఛాన్స్!!

- విద్యార్థులను బాల శాస్త్రవేతలుగా తీర్చిదిద్దడమే సైన్స్ ఇన్‌స్పైర్ ఉద్దేశ్యం
- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం
- సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్
- ఆర్జీవన్ డిప్యూటీ జనరల్ మేనేజర్(పర్సనల్) కిరణ్ బాబు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 6 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి స్కూల్స్ విద్యార్థులకు సూపర్ ఛాన్స్ రావడం పట్ల అభినందనలు తెలిపారు సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్, ఆర్జీవన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ( పర్సనల్ ) కిరణ్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....విద్యార్థుల్లో శాస్త్రీయ ప్రతిభను వెలికితీసి వారిని బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా ఏటా దేశంలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఇన్‌స్పైర్%-% మనక్ పేరిట అవార్డులు అందిస్తున్నాయి అని తెలిపారు. ఈ పోటీలకు సెక్టార్ 2 పాఠశాల విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. విజేతలకు ప్రాజెక్టుల తయారీ కోసం పదివేల రూపాయల క్యాష్ ప్రైజ్ లభిస్తుందని రాష్ట్రస్థాయిలో సైతం అత్యంత ప్రతిభ కనబరిచాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం ఎమ్మెల్యేతోనే!!

- టోకెన్ సమ్మకు కార్మికుల మద్దతు కరువే
- విశ్వాసంతో ఉన్న కార్మికులకు అండగా నిలుస్తాం
- కంపెనీ యాజమాన్యంతో 100% పోరాడుతాం
- ఆర్.ఎఫ్.సి.ఎల్. కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు నెలకంటి రాము



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 6 (వార్తాప్రభ ప్రతినిధి)**కార్మికుల సమస్యల పరిష్కారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తోనే సాధ్యమని నమ్మి కార్మికులంతా విశ్వాసంతో తమ తమ సమస్యలను నేరుగా విన్నవించుకున్నారని ప్రకటనలో వివరాలను తెలిపారు ఆర్.ఎఫ్.సి.ఎల్. కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు నెలకంటి రాము. కార్మిక నేత పిలుపునిచ్చిన టోకెన్ సమ్మకు కార్మికుల మద్దతు కరువే అని ఎద్దేవా చేశారు. పిలుపును కనీసం పరిణయంలో కూడా తీసుకోవడం లేదని ఆరోపించారు. కార్మికుల సమస్యలపై, కార్మికుల పక్షాన పోరాడే ఎమ్మెల్యే పైన విశ్వాసంతో ఉన్న కాంట్రాక్టు కార్మికులకు అండగా నిలుస్తామని, 100 శాతం యాజమాన్యంతో పోరాడి సమస్యలు పరిష్కరిస్తామని రాము పేర్కొన్నారు.

# సుజాతనగర్లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

- ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి
- ఇంటర్మీడియట్ విద్య ఇక మండల కేంద్రంలోనే
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** /సుజాతనగర్ : సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ పడింది. పదో తరగతి విద్య అనంతరం మండలంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు సుదూరంలోని కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లోని జూనియర్ కళాశాల్లో చేరి ఇబ్బందులు పడే పరిస్థితులు, ఆర్థికంగా నష్టపోతుండటంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కృషిని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, సంబంధిత మంత్రులు, ఇంటర్మీడియట్ విద్య అధికారులను సంప్రదించి వత్తిడి తేవడంతో కళాశాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల కళాశాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాలని ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ నుంచి ఉన్నత విద్య ప్రిన్సిపాల్ సెక్రటరీ లేక రాశారు. దేంతో ఎమ్మెల్యే కూనంనేని కృషి ఫలించినట్లైంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సుముఖత వ్యక్తం



చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఎమ్మెల్యే కూనంనేనికీ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట.

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,మార్చి 6 (వార్తాప్రభ)**:హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయం ను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ వారి నూతన కార్యలయం ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,కార్యాలయం లో కాలనీ సమస్యలు పరిష్కరించుకోవడానికి,ఈ సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది అని, అదేవిధంగా హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని,ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. హెచ్ఎంటి శాతవాహన కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని,హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రత్నప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ బాబు రావు,జనరల్ సెక్రెటరీ యాదిరెడ్డి,జాయింట్ సెక్రెటరీ సివిఆర్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ(స్పోర్ట్స్, కల్చరల్) రమానాథం హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు చీఫ్ ప్యాటర్న్ రామకోటేశ్వరరావు మెంబర్లు బాబు రావు, యాదిరెడ్డి, రాజు,హన్మంత రాజు మరియు నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్,దేవేందర్ రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి

**బీజేపీ సీనియర్ నేత డాక్టర్ రఘు చిట్నేని**



**కోరుట్ల, మార్చి 6 (వార్తాప్రభ):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలకు ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని బీజేపీ సీనియర్ నేత, నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గురువారం కోరుట్ల పట్టణంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆది నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అప్పటి కాంగ్రెస్ ప్రతినిధులు అడ్డుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు ఆశించిన మేరకు పాలన అందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమమైన మల్లాపూర్ మండలం ముత్యంపేట చక్కెర కర్మకారాన్ని గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోకుండా గాలికి వదిలేశాయని పేర్కొన్నారు. సుమారు పదివేల మంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృతంలో జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అసలైన ప్రణాళికతో ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. అసలు నిజాం షుగర్ ఫ్యాక్టరీలను నాశనం చేసిందే గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలని విమర్శించారు. 2013లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చక్కెర కర్మగారాన్ని, ఇక్కడ చేరుకు రైతులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ లేఆఫ్ ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో నడుస్తూ చక్కెర కర్మాగార రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అయినప్పటికీ చక్కెర కర్మ గారిని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అప్పట్లోనే బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇక్కడి చెరుకు రైతులు, పసుపు రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# మహిళలకు ఆటల పోటీలు!!

**ఉత్సాహంగా పాల్గొన్న సింగరేణి మహిళ ఉద్యోగులు**





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 6 (వార్తాప్రభ ప్రతినిధి)** అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీవన్ ఏరియా పరిధిలో గురువారం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. గోదావరిఖని జీఎం కాలనీ మైదానంలో ఆటల పోటీలను ప్రారంభించినారు సింగరేణి అధికారులు. ఈ సందర్భంగా సింగరేణి మహిళ ఉద్యోగులు పిరమిడ్ విత్ గ్లాస్, బాల్ ఇన్ బాస్కెట్, లెమన్ ఇన్ స్పూన్, మ్యూజికల్ చైర్, బెలూన్ బ్లాస్టింగ్, నీడిల్ అండ్ థ్రెడ్ తదితర పోటీలలో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచారు. ఈ విజేతలకు 8వ తేదీన ఆర్.సి.ఓ.ఏ. క్లబ్ లో జరిగే అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందని అధికారులు వివరాలను ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డిజిఎం కిరణ్ బాబు, సేవా సమితి అధ్యక్షురాలు అనిత, సీనియర్ పిఓలు హనుమంతరావు, శ్రవణ్ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గోదాదేవి, వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



**కుత్బుల్లాపూర్ మార్చి 6 (వార్తాప్రభ)** : జీడిమెట్ల డివిజన్ గోదావరి హొమ్స్ లోని "వెంకటేశ్వర స్వామి దేవాలయం" నందు గురువారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహొత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...కలియుగ ప్రత్యక్ష దైవమైన ఆ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, బాల మల్లేష్, రాజు యాదవ్, శ్రవణ్, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్. తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. మాధవ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశం, కోశాధికారి కె .రామాచారి, కాలనీవాసులు సుమేద్ సింగ్, రాంబాబు, సాయిబాబా, కిష్టయ్య, చంద్రారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా "లిటిల్ కిడ్జ కేర్ సెంటర్" ప్రారంభం



**కుత్బుల్లాపూర్ మార్చి 6 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ పద్మా నగర్ ఫేస్ –2 రింగ్ రోడ్డు వద్ద డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "లిటిల్ కిడ్స్ కేర్ సెంటర్" ను గురువారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరిష్, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, నాయకులు సుధాకర్ గౌడ్, సురేందర్ రెడ్డి, రమణా రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ స్థాయి సమావేశంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ మార్చి 6 (వార్తాప్రభ).** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్,జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ఆదిలాబాద్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.పార్టీ నాయకులు మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి అవగాహన కల్పించాలన్నారు. అన్ని పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధించడం ప్రధాన లక్ష్యంగా పని చేయాలని నాయకత్వం దిశానిర్దేశం చేసింది.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్‌చార్జ్ పెరుమాళ్ విశ్వనాథన్,వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,పార్లమెంటు ఇన్‌చార్జ్‌లు,అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బడ్జెట్ పైనా బాబు మార్కు.. సర్వే చేయిస్తున్నారే.. !

ఏపీ సీఎం చంద్రబాబు.. ఏం చేసినా.. దానిపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం అలవాటు. కూటమి ప్రభుత్వం తాజాగా ప్రవేశ పెట్టిన.. పూర్తిస్థాయి బడ్జెట్‌పైనా.. ఆయన మేధావుల నుంచి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారంటే ఆశ్చర్యం వేస్తుంది. ఈ విషయం తాజాగా అసెంబ్లీ దృష్టికి కూడా వచ్చింది. లాబీల్లో చాలా మంది నాయకులు.. ఈ విషయం చర్చించుకున్నారు. మేధావులు సైతం ఈ బడ్జెట్ బాగుందన్న వాదన వినిపిస్తున్నారని.. పలువురు ఎమ్మెల్యేలు చెబుతున్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025 వార్షిక బడ్జెట్‌పై మేధావుల నుంచి ప్రశంసలు లభిస్తున్నా యి. జన సామాన్య బడ్జెట్ అంటూ.. మేధావులు కొనియాడుతున్నారు. అతికిపోకుండా.. అప్పులు చేయ కుండా.. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం శుక్రవారం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. అనంతరం.. దీనిపై మేధావులు సానుకూల ఫీడ్ బ్యాక్ ఇవ్వడం గమనార్హం. గతంలో మాదిరిగా కేవలం బటన్ నొక్కుడు కార్యక్రమాలకే ప్రాధాన్యం ఇవ్వలే దని చెబుతున్నారు. %యూశ్రీంశీ =ఝుం% - షమీ రంజాన్ ఉపవాసంపై వివాదం.. రోజా సాధ్యమేనా? సమంజసమేనా? ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా.. నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని యువతకు దేశ విదేశాల్లోనూ ఉపాధి లభిస్తుందని మేధావులు చెబుతున్నారు. అదేసమయంలో రాజధాని ని స్వయం ప్రతిపత్తిగల ఆర్థిక సంస్థగా తీర్చిదిద్దే క్రమంలో ప్రభుత్వం నిర్మాణాత్మక పాత్రపోషిస్తుండడం కూడా రాజధాని నిర్మాణాన్ని మరింత వేగంగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు. తద్వారా అన్ని రంగాలు మళ్లీ బలం పుంజుకుంటున్నాయని చెబుతున్నారు. ఇక, కీలకమైన సేవల రంగంలో 11.7 శాతం వృద్ధి సాధించినట్లు ప్రభుత్వం చెబుతున్న దరిమిలా.. భవిష్యత్తులో ఈ రంగంలో మరిన్ని ఉద్యోగాలు, ఉపాధులు లభిస్తాయని మేధావులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఆతిథ్య రంగానికి ఏపీ కేంద్రంగా మారుతోందని చెబుతున్నారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20 వేలు, తల్లికి వందనం కింద రూ.15 వేలు, రూ.25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా కల్పించడం ద్వారా.. జన సామాన్యానికి ఈ బడ్జెట్ చేరువ అయినట్టేనని చెబుతున్నారు. నవోదయం 2.0 కార్యక్రమానికి 10 కోట్లు కేటాయించడం ద్వారా.. నాటు సారా నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించ వచ్చని చెబుతున్నారు. అలానే ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాలకు రూ.5,434 కోట్లు కేటాయించడం ద్వారా.. ఆయా వర్గాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక భద్రతను కల్పించినట్టు అయిందని అంటున్నారు. కేవలం ఉచితాలు ఇవ్వడమే కాకుండా.. ప్రజలు స్వయం కృషితో ప్రభుత్వ సాయంతో ఆర్థికంగా బలోపే తం అయ్యేందుకు అవకాశం ఏర్పడిందని అంటున్నారు. మొత్తంగా చూస్తే.. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించినట్లు మేధావులు చెబుతున్నారు.

## దళిత గిరిజన సమస్యలపై శాసనసభలో చర్చ జరగాలి

**దళితరత్న పరిశపోగు రాజేష్ విజ్ఞప్తి**



విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి) దళిత గిరిజన సమస్యలపై శాసనసభ లో చర్చ జరగాలని రాష్ట్ర ముఖ్య,, మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు దళిత గిరిజన శాసనస భ్యులకు విజ్ఞప్తి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిదళిత రత్న పరిశ పోగు రాజేష్ విజ్ఞప్తి చేశారు.నవ్యాంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాసనసభలో దళిత గిరిజన వాడల్లో పలు సమస్యలు ఉన్నాయని వాటిపై దళిత గిరిజన శాసనసభ్యులు చర్చ జరపాలని కుల వివక్ష వ్యతిరేక ప్రచార చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దళిత రత్న పరి శపోగు రాజేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .దళిత గిరిజనుల ఆర్థిక పరిస్థితులపై శాసనసభలో చర్చ జరగాలని రాష్ట్రంలోని దళిత గిరిజన వాడలో డ్రైనేజీ రోడ్లు ఎలక్ట్రిసిటీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారానికై ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు నివేదిక తెప్పించుకొని యుద్ధ ప్రాతిపదికన పనులు జరిగేలా ఏర్పాటు చేయాలన్నారు.రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ సభ్యులందరూ 100% ఖర్చు చేయాలని కూటమి ప్రభుత్వంకి దళిత రత్న పరి శపోగు రాజేష్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తాతయ్య హితవు



| | |
|---|---|
| వెంటనే ఎవ్వరినీ | నాశనం జీవితాలు |
| చేసుకోకు అపార్థము | ఆదిలోన త్రుంచితే |
| తొందరపాటుతనంతో | బాగుపడును కుటుంబాలు |
| జరుగుతుంది అనర్థము | సంక్లిష్ట పరిస్థితులను |
| క్షణికావేశంలోనూ | చేసుకోవాలి అర్థము |
| తీసుకోకు నిర్ణయము | యోచిస్తే దొరుకుతుంది |
| అట్టి స్థితి తెచ్చిపెట్టు | సమస్యకు పరిష్కారము |
| అతిపెద్ద ప్రమాదము | -గద్వాల సోమన్న |
| వ్యసనాలే ముదిరితే | ,ఎమ్మిగనూరు |

## మా భవనాన్ని కబ్జాకోరుల నుంచి కాపాడండి

● షాపుల అద్దెదారుల నుంచి ప్రాణహాని ఉంది ● జనసేన పార్టీ కార్యాలయం నుండి వచ్చా మంటూ వీరమహిళల దౌర్జన్యం ● సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు వృద్ధ దంపతుల మొర





**విజయవాడ పశ్చిమ మార్చి 6 : (వార్తా ప్రభ ప్రతినిధి)**తమ భవనంలోని షాపుల్లో అద్దెకు వుంటున్నవారు తమ భవనాన్ని కబ్జా చేసేందుకుప్రయత్నిస్తున్నారని, వారి నుంచి తమకు ప్రాణహాని వుందని, తమను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లురక్షించాలని వృద్ధదంపతులు మద్దుల దామోదరం, మద్దుల లక్ష్మీ అనంత రాజేశ్వరి ఆవేదన వ్యక్తంచేసారు. గురువారం ఉదయంవన్ టౌన్ తారాపేట పీనా మొహమ్మద్ వీధిలోని తమ భవనం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూఅద్దెదారులు తమను అష్టకష్టాలు పెడుతున్నారని చెప్పారు. భవన యజమాని మద్దుల దామోదరం మాట్లాడుతు 70ఏళ్ల వృద్ధుడినైన తనపై షాపుల అద్దెదారులు మానుకొండ శ్రీనివాస్, మిరియాల హరీష్, అల్లాడ నరసింహారావు ఒక పథకం ప్రకారం తమపైఅక్రమ కేసు పెట్టారని అన్నారు. తాము ఈ పాతబిల్డింగ్ స్థానంలో కొత్త నిర్మాణం చేపడతామని గతంలో అద్దెదారులకుచెప్పామని, వారు కోరినట్లుగా దఫదఫాలుగా రెండు సంవత్సరాలు టైం ఇచ్చామని చెప్పారు. తాము షాపులు ఖాళీచేసి ఇస్తామని వారు తమకు వ్రాసి ఇచ్చారని, అయితే దుర్బుద్ధితో వారు ఇప్పుడు వృద్ధులమైన మేము చనిపోతే ఆ స్థలాన్ని తమ సొంతం చేసుకునేందుకు కుట్ర పన్నారని ఆవేదన వ్యక్తంచేసారు. తాము షాపులు ఖాళీచేసేసామని చెప్పిన అద్దెదారులుతాము జెసిబితో షాపులు తొలగించాలని చూసినపుడు ఆయా షాపుల్లో కొంత సామాన్లు ఉంచడం చూసి ఖంగుతిన్నామని,,వెంటనే షాపుల కూల్చివేతను ఆపేసామని చెప్పారు. అయితే అప్పటికే పథకం ప్రకారం కుట్రతో వున్న అద్దెదారులు తమషాపులను అక్రమంగా కూలగొట్టినట్లు వన్ టౌన్ పోలీసుస్టేషన్లో కేసు పెట్టారని అన్నారు. తమకు షాపుల అద్దెదారులుచేసిన నమ్మకద్రోహం విషయమై వన్ టౌన్ పోలీసులకు తెలియచేసామని, అయితే వారు తమ ఫిర్యాదును తీసుకోవడం లేదని, తమను తమ స్థలం వద్దకు వెళ్లవద్దంటున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. తమను తీవ్రమైన మానసిక ఆందోళనకు గురిచేసి తాము చనిపోయేలా చేసి కోట్లాది రూపాయల విలువైన తమ పాత భవనాన్ని అందులోని షాపులను కబ్జాచేసేందుకు అద్దెదారులు పన్నాగం పన్నారని వివరించారు. ఈ లోగా అద్దెదారులు అనధికారికంగా మళ్లీ షాపుల గోడలు కడుతున్నారని చెప్పారు. మా ఏకైక కుమారుడు అమెరికాలో వుంటున్నాడని, మేము ఈ ఆవేదనతో మరణిస్తే తమ స్థలాన్నికబ్జా చేయాలని అద్దెదారులు శ్రీనివాస్, హరీష్, నరసింహారావు చూస్తున్నారని చెప్పారు. మానుకొండ శ్రీనివాస్ భార్యచాముండేశ్వరి తమను ఎంతో వేధిస్తున్నారని, జనసేన నాయకుల పేర్లు చెప్పి బెదిరిస్తున్నారని వారు చెప్పారు. గుంటూరు జనసేన పార్టీ ఆఫీసు నుంచి వీర మహిళలుగా వచ్చామని చెబుతూ తమను బెదిరిస్తున్నారని వారు చెప్పారు. ఈ విషయమైతమకు న్యాయంచేసి తమను కాపాడాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను వేడుకుంటున్నామని చెప్పారు.

## ఎపిలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేసే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నిర్మాణం

● విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ● ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నిర్మాణానికి మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శంకుస్థాపన ● నారా భువనేశ్వరి కి స్వాగతం పలికిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు





**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసేవే ధ్యేయంగా తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆ సేవలు ఎపి ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో విజయవాడలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ నిర్మాణం చేపట్టడం సంతోషంగా వుందని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలో గురువారం జరిగిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), సతీమణి కేశినేని జానకి లక్ష్మీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు నారా భువనేశ్వరి టీచర్ కాలనీలోని శ్రీ షిర్డి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయటంతో పాటు శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎపి ప్రజలకు మరింత చేరవ చేసేందుకు విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం నిర్మాణం చేపడుతున్నందుకు నారా భువనేశ్వరికి ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన నిర్మాణం అమరావతి రాజధాని ప్రాంతమైన విజయవాడలో, తన పార్లమెంట్ నియోజకవర్గంలో జరగటం చాలా సంతోషంగా వుందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం సిద్ధమైతే పేద విద్యార్థులకు విద్య, పేదలకు వైద్య సౌకర్యాలతో పాటు తలసేమియా కేర్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయమన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.

## ప్రభుత్వానికి అధికారులు సరైన నివేదికలు ఇవ్వకపోవడంతో భూ పరిహారంలో జాప్యం

● ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి మార్చి 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం లో రైతులు, గృహ యజమానులకు పరిహారం అందించాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం అసెంబ్లీ సమావేశాల్లో కోరారు. మైదుకూరు సింగరాయకొండ 167 బి హైవే రోడ్డులో భూసేకరణ సమయంలో ప్రభుత్వ భూమి కింద నిర్ణయించి జీరో అవార్డు ఇచ్చారని, వాస్తవ పరిస్థితుల దృష్ట్యా అక్కడ పట్టాదారులు ఉన్నారని, కానీ యజమానులకు భూ పరిహారం అందజేయలేదన్నారు. దీనితో పట్టాదారులు అంగీకరించకపోవడంతో హైవే రోడ్డు పనులకు ఇబ్బంది ఏర్పడిందని, అదేవిధంగా బెంగుళూరు గ్రీన్ ఫీల్డ్ హైవే 5.4%+% లో గుంత చెన్నంపల్లి గ్రామంలో కూడా ఇదే విధంగా రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా అధికారుల నిర్లక్ష్యం వలన అక్కడ కూడా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి ఆటంకం ఏర్పడిందన్నారు. ఏర్పేడు, హైదరాబాద్ 565 హైవే బైపాస్ రోడ్డు 2014లో టెండర్ పిలవడం జరిగిందని, ఇక్కడ కూడా పట్టాదారులకు భూ పరిహారం చెల్లించకపోవడం వలన అక్కడ కూడా ఇదే పరిస్థితి ఏర్పడిందన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైలు మార్గంలో కనిగిరి మండలం పేరం గుడిపల్లి వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టేందుకు అక్కడ ఏడు గృహాలు ఏర్పాటు చేసుకొని ఉన్నవారికి ఆ రెవెన్యూ అధికారులు ఎలాంటి నిర్మాణాలు లేవు అని ప్రభుత్వానికి సరియైన నివేదిక ఇవ్వక పోవడంతో భూ పరిహారం చెల్లించని కారణంగా కాలనీవాసులు ఖాళీ చేయకపోవడంతో పనులకు ఆటంకం ఏర్పడింది అన్నారు. తక్షణమే రైతులకు న్యాయం చేయకపోతే కనిగిరి నియోజకవర్గంలో హైవే నిర్మాణ పనులు ఆగిపోయే ప్రమాదం ఉందని కావున రెవెన్యూ మంత్రి చొరవ తీసుకుని వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి కోరారు.

## శ్రీ గంగానమ్మ తల్లి నూతన ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపన మహోత్సవం

**మహోత్సవం పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం మార్చి 06(వార్తా ప్రభ ప్రతినిధి):-**ఇబ్రహీంపట్నంలో శ్రీ గంగానమ్మ తల్లి నూతన ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపన మహోత్సవంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం పాల్గొన్నారు. తూర్పు ఇబ్రహీంపట్నంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన శంకుస్థాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాద్ గంగానమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను భక్తకమిటీ సభ్యులు ఘనంగా స్వాగతించారు. గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ బారికేడ్స్ అందజేసిన కిమ్స్ శిఖర హాస్పిటల్



**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్డు ప్రమాదల నివారణకు ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రజా శ్రేయస్సు లో భాగంగా పోలీస్ శాఖకు కిమ్స్ శిఖర హాస్పిటల్ ఆధ్వర్యంలో 200 ట్రాఫిక్ బారికేడ్స్ ను ఓల్డ్ గుంటూరు ట్రాఫిక్ పోలీసులకు అప్పగించారు. కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని, కిమ్స్ శిఖర హాస్పిటల్ సి ఓ ఓ సుధాకర్ బారికేడ్స్ ను ట్రాఫిక్ డీఎస్పీ రమేష్, ట్రాఫిక్ సిఐ అశోక్ సమక్షంలో అందజేశారు. మల్టీస్పెషల్టి కేర్ హాస్పిటల్ గా సేవలందిస్తున్న కిమ్స్ శిఖర హాస్పిటల్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఈ సందర్భంగా కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావడం అభినందనీయమని ట్రాఫిక్ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

## 1,75,000 (లక్ష 75 వేల రూపాయల) ఎల్ ఓ సి ను బాధిత కుటుంబ సభ్యులకు అందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట మార్చి 5 (వార్తప్రభ)**పట్టణం, కొలిమి బజారునకు చెందిన షేక్ నజీర్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడగా జగ్గయ్యపేట నుండి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేనందున, వారి ఆర్థిక పరిస్థితిని గోగుల సీతారాములు, కర్ల జోజి లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తాతయ్య ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,75,000 (లక్ష 75 వేల రూపాయల) విలువ గల ఎల్ఓసి మంజూరు చేపించి గురువారం ఎల్ వో సి పత్రాన్ని బాధితుడు షేక్ నజీర్ కుటుంబంలో వారి అక్క తిరుపతమ్మకు అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ మదార్, గోగుల సీతారాములు, షేక్ అక్బర్, పింగళి రామకృష్ణారెడ్డి, చింతారెడ్డి వెంకట నర్సిరెడ్డి, గోళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఉప సర్పంచ్



**జగ్గయ్యపేట మార్చి 5 (వార్తప్రభ)**మండలంలోని రామచంద్రునిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ఉపసర్పంచ్ కమ్మలపల్లి సైదేశ్వరరావు ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలం ప్రారంభం అవ్వడంతో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలు నిరంతరం ఏదో ఒక పని కోసం గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వస్తూ ఉంటారు కావున అందుకు వారికి చల్లటి నీరు అందించాలని సంకల్పంతో చలివేంద్రం ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చల్లటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామంగా భావిస్తున్న గ్రామ ప్రజలు

## తాసిల్దార్ కార్యాలయ కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించిన ఎంపీపీ.



**ముదినేపల్లి మార్చి 6 (వార్తా ప్రభ)** ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయము మరియు తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న కాంపౌండ్ వాల్,అభివృద్ధి పనులను ఎంపీపీ సత్యనారాయణ, ఎమ్మార్వో సుభాని తో కలిసి పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా అసంపూర్ణంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయం ఎంతో అభివృద్ధి చేశామని,అలాగే మండల పరిషత్ నిధులతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్, ఆర్ ఐ రాజశేఖర్, రెవిన్యూ సిబ్బంది,గంటా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా భాదిత మహిళలు కు తక్షణ న్యాయం చేయండి.

## సమానత్వం మరియు రక్షణ కల్పించాల్సిందిగా విముక్తి డిమాండ్ చేస్తుంది.






**విజయవాడ, మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత కొన్ని దశాబ్దాలు గా ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకొంటూ ఉన్నా నేటికి పితృస్వామ్య మరియు కుల ఆధారిత పోకడలతో ఏర్పడిన భారతదేశం లో నేటికి అక్రమ రవాణా భాదిత మహిళలు, వృభిచారవృత్తిలో మగ్గుతున్న మహిళల హక్కులను ఎలా కాలరాస్తూ ఉందొ ఇప్పుడు మనకు అర్ధం అవుతూ ఉందని విముక్తి రాష్ట్రస్థాయి మానవ అక్రమరవాణా, వ్యాపార లైంగిక దోపిడీ భాదితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అపూర్వ ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన అక్రమ రవాణా భాదిత మహిళల రాష్ట్ర సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలు ఇప్పటికే ప్రాథమిక గౌరవం మరియు సమాన హోదా కోసం పోరాడుతున్న మన దేశంలో, అక్రమ రవాణా భాదిత మహిళలు మరియు సెక్స్ వర్కర్లు ఇంకా ఎక్కువ అడ్డంకులను ఎదుర్కొంటున్నారన్నారు. సామాజిక కట్టుబాట్లు,నిబంధనలకు సవాలుగా భావించి, వారు అభివృద్ధికి దూరంగా నెట్టబడటమే కాకుండా తరచుగా వారి గుర్తింపును నిరాకరిస్తున్నారు. అనేక భారతీయ రాష్ట్రాలు చాలా కాలంగా భాదిత మహిళల ఉనికిని విస్మరించాయి, వారి చట్టపరమైన స్థితి గతులు అస్పష్టతతో నిండిఉన్నాయి. ప్రభుత్వం వీరి కోసం చేస్తున్న కార్యక్రమాలు ఏవైనా ఉన్నాయంటే అవి కేవలం భారత దేశ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి. నిరోధక సేవలను పొందేలా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్న ఏకైక కార్యక్రమంగా మిగిలిపోయిందన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న ప్రగతి శీల మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్మ మాట్లాడుతూ బాధిత మహిళల మానసిక ఆరోగ్య సేవలు, ట్రామా సంరక్షణ సేవలు, హింస, నుండి రక్షణ మరియు సమాజం లో వారికీ వ్యతిరేకంగా జరుగుతున్న వివక్షత నుంచి వారిని కాపాడి వారికి అవసరమైన పునరావాస కార్యక్రమాలు అమలు తో పాటు అనేక కీలకమైన ఆరోగ్య అవసరాలు, ఇతర కార్యక్రమాలు, సేవలు అమలు ఈ భాదిత మహిళలు, వారి పిల్లలకు అమలు జరగడంలేదు. వారి ప్రాథమిక సామాజిక మరియు చట్టపరమైన హక్కులకు కూడా వారికి రక్షణ లేకుండా పోతోందన్నారు.మరో ముఖ్య అతిధి ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్యలి రాష్ట్ర కార్యదర్శి దుర్గంభ మాట్లాడుతూ భారత దేశంలోని సెక్స్ వర్కర్లు కు, అక్రమ రవాణా భాదిత మహిళలకు రాజ్యాంగ పరమైన రక్షణలు ఉన్నప్పటికీ వ్యవస్థాగతంగా వివక్ష, హింస మరియు సామాజికంగా చిన్నచూపును ఎదుర్కొంటున్నారని...అలాగే బాధిత మహిళలు పట్ల పోలీసులు వ్యవహిరించే తీరు మారాలని కోరారు....తమ మహిళా సంఘాలు బాధిత మహిళలకు సహాయం అందజేసుందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని అన్నారు.విముక్తి రాష్ట్ర కోశాధికారి లక్ష్మీ మాట్లాడుతు భారత అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు (బుద్ధదేవ్ కర్మస్కార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్, 2022) ఇచ్చిన ఒక తీర్పు లో అందరు పౌరుల మాదిరిగానే సెక్స్ వర్కర్లుకు, అన్ని రకాలైన ప్రాథమిక హక్కులు ఉన్నాయని పునరుద్ఘాటించింది, అయినప్పటికీ ఆచరణలో వారు నేరస్థులుగా మిగిలిపోయారు. చట్టాల అమలు చేసే సంస్థలు వివిధ ప్రభుత్వ శాఖలు వారిని వేధించడం మరియు బాధితులుగా చేయడం కొనసాగిస్తూ, వారికి అందవలసిన గౌరవం, న్యాయం మరియు సామాజిక సంక్షేమాన్ని నిరాకరిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.భారతదేశంలోనే అత్యధికంగా సెక్స్ వర్కర్లు (1.33 లక్షలు) ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారు, అలాగే ఈ రాష్ట్రం చాలా కాలంగా మానవ అక్రమ రవాణాకు కేంద్రంగా ఉంది. అయితే, పునరావాస సేవలు, ప్రత్యామ్నయ ఉపాది అవకాశాలు, తక్షణ సహాయం మరియు బాధితుల నష్ట2 పరిహారం వంటి కీలకమైన సహాయక సేవలు, వ్యవస్థలు, చాలా మంది బాధితులకు అందుబాటులో లేవు , దీనివల్ల వారు తిరిగి అక్రమ రవాణాకు గురవడంతో బాటు తీవ్ర పేదరికానికి గురవుతున్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు, “అందరు మహిళలు మరియు బాలికలకు: హక్కులు. సమానత్వం. సాధికారత” అనే థీమ్‌తో, సెక్స్ వర్కర్లు మరియు అక్రమ రవాణా బాధితుల సంఘమైన విముక్తి , సెక్స్ వర్కర్ల హక్కులను పరిరక్షించడానికి మరియు వారికి న్యాయం, కమ్యూనిటీ ఆధారిత పునరావాసం, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు సామాజిక భద్రత లభించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ విముక్తి సభ్యులు తీర్మానం చేస్తూ ఈ క్రింది డిమాండ్స్ తక్షణమే పరిష్కరించాలని కోరారు....

**కీలకమైన ప్రాథాన్యతలు** ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం, 2016 మరియు 2022 మధ్య 2,460 మంది బాధితులను రక్షించారు, అయినప్పటికీ వారిలో 5–10% మందికి పునరావాస సేవలు (జివోఎంఎస్‌నెం.1/2003), తక్షణ సహాయం (జివోఎంఎస్‌నెం.28/2012), మరియు బాధితుల పరిహారం (జివోఎంఎస్‌నెం.43/2015) వంటి కీలకమైన మద్దతు లభించలేదు. ఈ మద్దతు లేకపోవడం తిరిగి బాధితులుగా మారే సమస్యాత్మక చక్రానికి దారితీసింది.హింస , దోపిడీ : 65% సెక్స్ వర్కర్స్ తాము మౌఖిక (వెర్బల్) బూతులు తో కూడిన దూషణలు కు గురౌతున్నట్లు, 12% మంది శారీరక హింసను మరియు 9% మంది లైంగిక వేధింపులను ఎదుర్కొంటున్నారు. నేరస్థులలో విటులు నుంచి 28%, కుటుంబ సభ్యులు నుంచి 24 %, పోలీస్ ల నుంచి 7 %, అలాగే పింప్ ల నుంచి 9% మంది హింసను ఎదుర్కొంటూ ఉన్నట్లు వారు తెలిపారు. **పునరావాసం , భాదిత నష్టపరిహారం లేకపోవడం** : ఎన్.సి.ఆర్.బి.గణాంకాల ప్రకారం, 2016 మరియు 2022 మధ్య, 2,460 మంది అక్రమ రవాణా బాధితులను రక్షించారు , అయినప్పటికీ 5–10% మందికి కూడా పునరావాసం లేదా నష్ట పరిహారం అందలేదు , ఇదివారి చట్టపరమైన హక్కులను ఉల్లంఘిస్తుంది. సామాజిక వివక్ష , మానసిక ఆరోగ్య సమస్య: 88% మంది సెక్స్ వర్కర్స్ కుటుంబం మరియు సమాజం నుండి వివక్షను ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి, నిరాశ మరియు ఆందోళన 60% కంటే ఎక్కువ మంది సెక్స్ వర్కర్స్ ప్రభావితం చేస్తున్నప్పటికీ, మానసిక ఆరోగ్యసేవలు అందుబాటులో లేవు., ప్రమాదంలో పిల్లలు : సెక్స్ వర్కర్స్ పిల్లలు చాలా మంది అక్రమ రవాణా మరియు దోపిడీని ఎదుర్కొంటున్నారు. మిషన్ వాత్సల్య పథకాన్ని వీరికి వర్తింప చేసి వారికీ సంవత్సరానికి ఒకసారి అందించే ఉపశమన చర్యకు బదులుగా నిరంతరంగా, అవసరాల ఆధారిత మద్దతును అందించే విధంగా ఈ పథకాన్ని విస్తరించాలని వారు కోరారు.

**విముక్తి డిమాండ్లు:** 1. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను వెంటనే అమలు చేయడం: సెక్స్ వర్కర్స్ పై పోలీసులు, కస్టమర్ల వేధింపులను అంతం చేసి, సమాజంలో అందరి మహిళలు వలె సముచిత స్థానం కల్పించాలి. 2. చట్ట అమలుపై సున్నితత్వం: సెక్స్ వర్కర్లను బాధితులుగా కాకుండా వారికి రక్షణ, నష్ట పరిహారం అందించే విధంగా పోలీసులకు శిక్షణ ఇవ్వాలి. 3. కమ్యూనిటీ ఆధారిత పునరావాసం: రెస్క్యూకాబడిన భాదితులు తిరిగి అక్రమ రవాణాకు గురికాకుండా నిరోధించడానికి వారి స్వంత కమ్యూనిటీల లోనే వారికి రక్షణ కల్పిస్తూ ఆర్థిక సహాయం అందించి తగిన జీవనోపాధులను ఏర్పాటు చేసి కమ్యూనిటీ ఆధారిత పునరావాస పథకం ను వెంటనే ప్రవేశపెట్టాలి. 4. జీ.ఓ. ఎం. ఎస్. నం. 1/ 2003 ను ఖచ్చితంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను తిరిగి బలోపేతం చేసి, నిర్ధారిత సమయాల్లో సమావేశాలు నిర్వహించి భాదితుల పునరావాసానికి అవసరమైన చర్యలను చేపట్టాలి. 5. జీ . ఓ . ఎం.ఎస్.నం. 28 ను సక్రమంగా అమలు చేసి భాదితులకు అవసరమైన తక్షణ ఉపశమన సహాయాన్ని (రూ.20,000/–) అందేలా చూడడంతో పాటు, ఇప్పటి వరకూ పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. 6. మానవ అక్రమరవాణా, వ్యాపార లైంగిక దోపిడీ భాదితులకు అందవలసిన నష్టపరిహారాన్ని 100% అందరికీ అందేలా చర్యలు చేపట్టాలి. 7. మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలను బలోపేతం చేయడం: అక్రమ రవాణా కేసులను నిర్వహించడానికి నేరస్తులకు కటిన శిక్షలు పడేందుకు వీలుగా సరైన నిధులు, శిక్షణ మరియు వనరులను కల్పించాలి. 8. సామాజిక భద్రతా పథకాల ద్వారా లబ్ధి: ఆర్థిక సహాయం, న్యాయ సహాయం మరియు పునరేకీకరణ కార్యక్రమాల నుండి భాదిత మహిళలు వేగంగా లబ్ధి పొందేలా చూడాలి. 9. బాధితుల ట్రాకింగ్ , మ్యాపింగ్: జిల్లా స్థాయి లో భాదిత మహిళల గుర్తింపు మరియు కార్యక్రమాల ప్రణాళికలను అమలు చేయడం ద్వారా తిరిగి అక్రమ రవాణాకు గురికాకుండా నిరోధించండి.చట్టపరమైన పురోగతి ఉన్నప్పటికీ, సెక్స్ వర్కర్లు సమాజపు అంచులలోనే ఉన్నారు, వీరిని భాదితులు గా కాకుండా నేరస్థులుగా పరిగణించ బడుతున్నారు. సెక్స్ వర్కర్లు మరియు అక్రమ రవాణా బాధితుల గౌరవం, హక్కులు మరియు భద్రతను కాపాడటానికి ప్రభుత్వం ఇప్పుడే అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని విముక్తి కోరుతోంది.

## విద్యార్థులు క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### టి బి హెల్త్ విజిటర్ లలిత కుమారి పిలుపు





**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**క్షయ వ్యాధి పట్ల విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట లోని షేక్ రాజాసాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలోని టి బి విభాగం టి బి హెల్త్ విజిటర్ లలిత కుమారి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ టి బి విభాగం అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న టి బి నియంత్రణ మాసోత్సవాలు సందర్భంగా గురువారంఅవగాహన సదస్సు నిర్వహించారు. ఫిబ్రవరి 24 నుండి మార్చి 24 వరకూ ఈ క్షయ నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట లోని నగర పాలక సంస్థ అన్నపూర్ణ దేవి ఉన్నత పాఠశాల విద్యార్థులకు లలిత కుమారి విద్యార్థులకు క్షయ వ్యాధి నియంత్రణ జాగ్రత్తలు వివరించారు. అన్నపుర్ణదేవి పాఠశాలలో 8వవిద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. టి బి వ్యాది నియంత్రణ కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు. అలాగేటి.బి హెల్త్ విజిటర్ లలిత కుమారి తో పాటుగా ట్రీట్మెంట్ సుపర్ వైజర్స్ ఫ్రాన్సిస్, జోసెఫ్ తంబి,తదితరులు పాల్గొన్నారు.

## వరహపట్నం గ్రామ సర్పంచ్ నాగమణిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కైకలూరు మార్చి 6 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఈరోజు ఉదయం కైకలూరు మండలం,వరాహపట్నం గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి నాగమణి అస్వస్థతకు గురి కాగా, వారి స్వగ్రామునకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ పరామర్శించారు .వీరితోపాటు కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాము,ఈదా మురళీకృష్ణ,ఈదా లక్ష్మణ్, పంజా రామారావు, ఉండ్రమట్ల ఏసు కుమార్(ఏసు), కన్నా రమేష్, తోట మహేష్,సమయం అంజి ,పంజా నాగు,బిరుదుగడ్డ లాజరు,పెంటా అనిల్,తోట మాధవ,ఫిర్దోస్ ఖాన్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పవన్ జోలికొస్తే సహించేది లేదు

### - జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ



**ఇబ్రహీంపట్నం, మార్చి 6 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఎన్డీయే కూటమి ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ మండిపడ్డారు. కొండపల్లి పట్టణ జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా జగన్ మాట్లాడుతున్నారన్నారు. జనసేన పార్టీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని గౌరవించి మాట్లాడుతున్నారని చెప్పారు. గతంలో జగన్ సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు నోరు జారి మాట్లాడిన భాష వల్ల నేడు జైలు పాలై బాధ పడుతున్నారని తెలిపారు. జగన్ భాష, ప్రవర్తన వల్ల ప్రజలు ఛీత్కరించి 11 సీట్లకు పరిమితం చేసినా ప్రజాస్వామ్యంపై నమ్మకం, గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గతంలో మాదిరిగా నియంతలా, ఒంటెత్తు పోకడలతో వ్యవహరిస్తే ప్రజాస్వామ్యంలో కుదరదని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. లేకుంటే 2024 ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన ప్రజలు భవిష్యత్ లో ఎమ్మెల్యే అయ్యే అవకాశం లేకుండా చేసే పరిస్థితి వస్తుందని చెప్పారు. సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, యర్రంశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు.

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, **మార్చి 6 (వార్తా ప్రభ ప్రతినిధి)**::జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని నెల రోజుల(మార్చి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు .శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు.జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ సూచించారు.

## పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలి

### - జిల్లా పంచాయతీ అధికారి లావణ్య కుమారి



**ఇబ్రహీంపట్నం, మార్చి 6 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ప్రజలు తడి, పొడి, హానికరమైన చెత్తలకు వేర్వేరు డస్ట్ బిన్లను ఉపయోగించి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి పి.లావణ్య కుమారి విజ్ఞప్తి చేశారు. మూలపాడు గ్రామ పంచాయతీని ఆమె గురువారం సందర్శించారు. గ్రామస్థులకు తడి, పొడి, హానికరమైన చెత్తపై అవగాహన కల్పించారు. ప్రతి రోజూ మూడు డస్ట్ బిన్ల ద్వారా వేరు చేసిన చెత్తను అందించడం ద్వారా చెత్త నుంచి సంపద తయారు చేయవచ్చన్నారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో వానపాముల ద్వారా ఎరువుల తయారీని పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అనిల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలు దోమల కాటు వల్ల అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు ప్రజారోగ్యం సిబ్బంది. గురు వారం ఉదయం మధురానగర్, ఏలూరు కాలువ పరిసర ప్రాంతాలలో దోమల నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారు. మధురానగర్ ఏలూరు కాలువ లో డ్రోన్ తో ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేశారు, సైడ్ డ్రైన్లలో ఎమెల్ ఆయిల్స్ స్ప్రే చేశారు, కలవర్ట్ వద్ద ఫాగింగ్, బ్రహ్మయ్య వీధి వద్ద ఉన్న కాలువలో ట్రక్సర్ తో గుర్రపుడెక్కలను తొలగించారు. బుడమేరు కాలువలో బోట్ల సహాయంతో మలేరియా సిబ్బంది కాలువను శుభ్రపరచారు.

## అక్షర యోధుడు బి.ప్రసాదమూర్తికి చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్ అవార్డు

● మరో మూడు అవార్డులకు పి. శ్రీనివాస్ గౌడ్, కొమ్మవరపు విల్సన్ రావు, అవధానుల మణిబాబు ఎంపిక



**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సాహిత్యంలో విశేష కృషి చేసిన సాహితీవేత్తలకు అవార్డులను ప్రకటించింది. 'కలనేత' కవితా సంపుటితో అడుగులు ప్రారంభించి అసాధారణ వాక్య నిర్మాణం, నిత్యనూతన శైలీ చాతుర్యంతో ఇప్పటికి 14 పుస్తకాలను తెలుగు పాఠకులకు అందించిన సుప్రసిద్ధ కవి,రచయిత,అక్షర యోధుడు బి. ప్రసాదమూర్తికి ప్రధాన అవార్డును అందజేయబోతుందని పౌండేషన్ వ్యవస్థాపకులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డుకు పదివేల రూపాయల నగదుతో సత్కారం వుంటుంది. ఈ అవార్డుతో పాటు కీ.శే. సత్యవేటి శ్రీకాంత్, తుంగా రాజగోపాల్ రెడ్డి మరియు నాగభైరవ కోటేశ్వరరావు స్మారక సాహితీ పురస్కారాలను చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్ అందజేస్తుంది. ఈ మూడు అవార్డులకు పి. శ్రీనివాస్ గౌడ్, కొమ్మవరపు విల్సన్ రావు , అవధానుల మణిబాబులను ఎంపిక చేసింది. వీరికి రూ.2,500/–ల నగదుతో సత్కారం వుంటుంది. ఏప్రిల్లో నెల్లూరులో జరిగే ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో ఈ అవార్డుల ప్రదానం జరుగుతుందని తెలిపారు. వివరాలు కోసం చిన్ని నారాయణరావు, చైర్మన్, చిన్ని నారాయణరావు సాహితీ ఫౌండేషన్ నెల్లూరు, మొబైల్ – 9440202942 ని సంప్రదించాలని వారు తెలిపారు.

## ఆశా వర్కర్లకు గౌరవ వేతనం వెంటనే పెంచాలి

### వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు




**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లకు గౌరవ వేతనం వెంటనే పెంచాలని వైఎస్ఆర్‌సీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక చిరుఉద్యోగులు తమ జీవితాలను సమాజ సేవ కోసం అంకితం చేస్తూనే కనీస వేతనం కూడా అందుకోలేని దుస్థితిలో ఉన్నారని తెలిపారు. అదే గత వైసీపీ ప్రభుత్వంలో ఆశావర్కర్ల జీతం 3 వేల నుంచి 10 వేలకి పెంచుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఇవాళ వారిని నడి రోడ్డుకి లాగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కోవిడ్ విపత్కర సమయంలో ఆశా వర్కర్ల చేసిన సేవలు వెలకట్టలేనివని.. అయినప్పటికీ వారి సేవలను ఈ ప్రభుత్వం గుర్తించకపోవటం బాధాకరమన్నారు. గర్భిణులు, చిన్నారులు, ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆశావర్కర్లు నేటికీ గౌరవ వేతనంతోనే పనిచేస్తున్నారని.. కనీస వేతన చట్టం ప్రకారం వారికి సరైన జీతాలు అందాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. సమాజానికి అత్యంత కీలకమైన ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే వీరి పట్ల కూటమి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని.. కనుక ప్రభుత్వం ఆశా వర్కర్ల గౌరవ వేతనం పెంచుతూ తక్షణమే ప్రకటన చేయాలని కోరారు. అలాగే ఆశా వర్కర్ల 10 ప్రధాన డిమాండ్ లకు గత వైసీపీ ప్రభుత్వం ఆమోదించిందని.. కూటమి ప్రభుత్వం వచ్చి 10 నెలలైనా ఆ దిశగా కనీసం దృష్టి సారించకపోవటం బాధాకరమన్నారు. తక్షణమే గత ప్రభుత్వం ఆమోదించిన 10 డిమాండ్ లకు వెంటనే జీఓ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆలయ పనులను పరిశీలించిన ఈవో



**పుట్లూరు మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పుట్లూరు మండలంలో దేవదాయ శాఖ అధికారి మురళీకృష్ణ గురువారం పర్యటించారు. మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానాన్ని పునర్నిర్మాణం చేస్తుండటంతో క్షేత్రస్థాయిలోకి వెళ్లి నిర్మాణ పనులను పరిశీలించారు. ఎంత మేరకు నిర్మాణ పనులు పూర్తయ్యాయన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# గన్నవరం నియోజకవర్గంలో ధాన్యం సేకరణ చేయాలి



**అమరావతి, మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆరుగాలం కష్టపడే రైతు పండించిన పంటకు సరైన ధర చెల్లించి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి, భవిష్యత్తుకు భరోసా కల్పించడమే రైతుకి ఇచ్చే నిజమైన గౌరవమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాలలో నియోజకవర్గంలోని పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్డీయే ప్రభుత్వంలో రైతులకు ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే ఖాతాల్లో డబ్బు జమ అయ్యే పరిస్థితి వచ్చిందని.. రైతు తాము పండించిన పంటను ఆర్.ఎస్.కె.ల ద్వారా సులభంగా మిల్లులుకు తరలించే సౌకర్యం ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. కృష్ణాజిల్లా లో ఇంకా 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని అలానే గన్నవరం నియోజకవర్గంలో దాదాపు 15 వేల ఎకరాలలో 44 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ చేయాల్సి ఉందన్నారు. సివిల్ సప్లై శాఖ వారు ఈ సమస్యలపై దృష్టి సారించి రైతుల ధ్యానం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖకు పలు సూచనలు చేశారు. జిల్లా పిపిసి కోటాను డివిజన్ వారీగా వరి పంట ప్రాంతాల ఆధారంగా విభజించాలని మిగిలిపోయిన కుప్పలు మరియు ఆలస్యంగా పంట కోసిన ప్రాంతాలను వరి సేకరణ కోసం పరిగణించాలని సూచించారు. కలెక్టర్లు ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర మరియు ఊహించని పరిస్థితులలో వరిని సేకరించడానికి ఎటువంటి పరిమితులు లేకుండా బాధిత రైతులకు సహాయం చేయడాని ప్రత్యేక అధికారాలు జారీ చేయాలని కోరారు.

**వైసీపీ హయాంలో సనాతన ధర్మం పై, ఆలయాల పై దాడులు** 2019-24 వైసీపీ ప్రభుత్వ హయాంలో సనాతన ధర్మం పై, ఆలయాల పై దాడులు జరిగాయని గుర్తు చేశారు. అంతర్వేదిలో నరసింహస్వామి వారి రథాన్ని దగ్ధం చేసిన ఘటన, రామతీర్థంలో రాముల వారి విగ్రహం ధ్వంసం చేసిన ఘటన , విజయవాడ దుర్గమ్మ ఆలయంలో వెండి రథం దొంగిలించిన ఘటన , శ్రీశైలం లో కుంభాభిషేకం జరగకుండా ఆపేసిన ఘటనలు, కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసిన ఘటనలు జగన్ హయాంలో జరిగాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం అధర్మ పనులు చేసి అపకీర్తిని మూట కట్టుకుందని చెప్పారు. తాను అమ్మవారి ఆలయంలో వెండి పల్లకి సమర్పిస్తే అది, ఉందా లేదో తెలుసుకోవడానికి తనకు రెండు నెలల సమయం పట్టిందని చెప్పారు. రాష్ట్రం లో జగన్ సీఎం గా ఉన్నపుడు ఎన్ని అక్రమాలు దేవాదాయశాఖ లో జరిగినా ఏనాడు క్షేత్ర స్థాయి కి ఆయన వెళ్లి పరిశీలించ లేదనీ.. నివారణకి చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. తిరుమల లో స్వామి వారు మీద విశ్వాసం ఉంచి సెల్ఫ్ డిక్లరేషన్ మీద కూడా వైఎస్ జగన్ ఏనాడు సంతకం చేయలేదని అన్నారు. రాజకీయాలల్లో ఉన్న వాళ్ళు అన్నీ మతాలను, ధర్మాలను గౌరవిస్తూ సమ దృష్టితో చూడాల్సిన అవసరం ఉందన్నారు. తమరు కూడా అప్పట్లో ఈ విషయాలు ప్రశ్నించారని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కు గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గం లోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నడిచే ఆలయాల అభివృద్ధి, సంరక్షణ కు నిధులు కేటాయించాలని సంబధిత మంత్రి నీ కోరారు. తన స్వగ్రామం పెనుమత్స లో 500 సంవత్సరాల పురాతనమైన శైవక్షేత్రం ఉందని ఈ ఆలయం శిల్ప శైలి మొత్తం చోళుల కాలం నాటిదని దేవాదాయ శాఖ అధికారి స్టపతి నిర్ధారించారని చెప్పారు. ఈ శివాలయాన్ని పునర్ నిర్మాణం చేయాలని ఇందుకోసం ఇందుకోసం మూడున్నర కోట్ల రూపాయిలు సీజీఎఫ్ నిధులు మంజూరు చేయాలని తాను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా లెటర్ లు కూడా పెట్టమని సభకు తెలిపారు.

**గన్నవరం విమానాశ్రయం ఎదుట ఉన్న వెటర్నరీ కళాశాల ప్రహరికి మరమ్మత్తులు చేయాలి**

బ్రిటిష్ కాలంలో వెటర్నరీ సిస్టం బ్రహ్మాండంగా ఉండేదని కానీ ప్రభుత్వాలు మారుతున్న కొద్ది ప్రాధాన్యత కోల్పోతుందని చెప్పారు. వెటర్నరి సిస్టం ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతు సోదరులు పాడిపరిశ్రమ పై ఆధారపడతారని కానీ పశు వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తన నియోజకవర్గంలో గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల ఉందని ఆ కళాశాల కళవిహీనంగా తయారైందని అందుకు ఆ కళాశాల ప్రహరీ గోడ సాక్ష్యమని చెప్పారు. మరమ్మతుల కోసం రూ.56 లక్షలు కేటాయించాలని కోరామని వాటిని మంజూరు చేయాలని కోరారు.

**కెడిసిసి బ్యాంకు లో 2023లో కొనుగోలు చేసిన టి. సి.ఎస్.సాఫ్ట్వేర్ అంశం పై విచారణ జరపాలి**

కృష్ణాజిల్లా కో - ఆపరేటివ్ బ్యాంక్ మీద తాను చైర్మన్ గా ఉన్న హయాంతో సహా 51 ఎంక్వయిరీ వేయమని నవంబర్ లో మంత్రి ఆదేశిస్తే ఇప్పటికీ ఎంక్వయిరీ మొదలు కాలేదన్నారు. 2013లో ఆంధ్ర బ్యాంకు తీసేసిన టి.సి.ఎస్.సాఫ్ట్వేర్ ను 2023లో కొనుగోలు చేశారని పొలారిస్ తరువాత కొన్న టి. సి.ఎస్.సాఫ్ట్వేర్, వలన ఇప్పుడు ఏమాత్రం ఉపయోగం లేదని అప్ గ్రేడ్ చేస్తే సరిపోతుందని ఐఏఎస్ అధికారి వాణికి కూడా చెప్పానని ఆమె తనతో ఏకీభవించిదని చెప్పారు. తాను బ్యాంక్ చైర్మన్ గా తప్పుకున్న వెంటనే వాటిని కొనుగోలు చేసారని ఆరోపించారు. దాదాపుగా 10 సంవత్సరాల క్రితం తీసేసిన సాఫ్ట్వేర్ ఎవరైనా కొంటారా? ఇది చాలా నిర్లక్ష్యమయిన, అవినీతిమయిన నిర్ణయమని దీనిమీద ఎంక్వయిరీ వేయాలని కోరారు.

**విజయ డైరీ పై ఎంక్వయిరీ వెయ్యాలి**

విశాఖ డైరీ తరహాలో విజయ డైరీ పై విచారణ చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ కోరారు. గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడి చేసిన నిందితులే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లగా, పార్లర్ ఓనర్స్ గా వ్యవహరిస్తున్నారని చెప్పారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడు జగన్ అనే వ్యక్తికి ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్ట్ ఇచ్చారని ఆరోపించారు. విశాఖ డైరీ పై విచారణ జరిగిన తర్వాత ఉద్యోగులకు జీతాలు పెరిగాయని, పాల రేట్ కూడా పెంచారని చెప్పారు. విజయ డైరికి సంబంధించి వైసీపీ వారికే ఎక్కువ మిల్క్ బూత్ లు కేటాయించారని ఆరోపించారు. వీటిలో అవకతవకలు జరిగాయని చెప్పారు.విశాఖ డైరీ లానే విజయ డైరీ పై కూడా ఎంక్వరి చేయాలని సంబంధిత మంత్రి నీ యార్లగడ్డ కోరారు.

## నా కొడుకుని అలానే పెంచాలనుకుంటున్నా!



కమర్షియల్ యాడ్ ద్వారా ప్రేక్షకులకు సుపరిచితురాలైన యామీ గౌతమ్ కొరియర్ బాయ్ కళ్యాణ్ మూవీ ద్వారా హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి తన నటనతో ఆడియన్స్ ను ఆకట్టుకుంది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయింది. తర్వాత బాలీవుడ్ డైరెక్టర్ ఆదిత్య ధర్ ను పెళ్లి చేసుకున్న యామీ గౌతమ్ పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ అయింది. మామూలుగా స్టార్‌డమ్ వచ్చి ఫేమస్ అయ్యాక ఎవరైనా తమ గురించి, తమ వ్యక్తిగత విషయాల గురించి నిరంతరం సోషల్ మీడియాలో అప్డేట్స్ ఇస్తూ ఫ్యాన్స్, ఫాలోవర్లకు టచ్ లో ఉంటూ ఉంటారు. కానీ యామీ గౌతమ్ మాత్రం దానికి పూర్తిగా భిన్నంగా కనిపిస్తుంది. సోషల్ మీడియా గురించి తనకు చాలా బాగా తెలుసని, తనక్కూడా సోషల్ మీడియాలో అకౌంట్స్ ఉన్నాయని, కానీ అందులో తన వ్యక్తిగత విషయాలు, అవసరం లేని విషయాలను షేర్ చేసుకోనని, అలా షేర్ చేసుకోవడం తనకు ఏ మాత్రం నచ్చదని యామీ గౌతమ్ చెప్తోంది. తన ప్రతి విషయాన్నీ సోషల్ మీడియాలో షేర్ చేసుకునేంత అవసరం లేదని, తన గురించి అందరూ ఆలోచించాలని తాను కోరుకోవడం లేదని, ఆడియన్స్ కు మన గురించి ఎంత తక్కువ తెలిస్తే అంత బావుంటుందని, అప్పుడే వారు తాము చేసే పాత్రలకు ఎక్కువగా కనెక్ట్ అయ్యే ఛాన్సుంటుందని యామీ అంటోంది. తనతో పాటూ తన కొడుకు విషయంలో కూడా యామీ ఇదే ఫార్ములాని పాటిస్తానని చెప్తోంది. తన కొడుకుని సోషల్ మీడియాకు దూరంగా పెంచాలని డిసైనట్టు చెప్తోన్న యామీ, ఇది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని, తన కొడుకుని సెలబ్రిటీ కొడుకులా కాకుండా మామూలుగా పెంచాలనుకుంటున్నట్టు తను తెలిపింది. ఈ విషయంలో నెటిజన్లు కూడా తన లైఫ్ తన ఇష్టమని యామీకి మద్దతిస్తున్నారు.

## కాలేజ్ డేస్ లోకి వెళ్ళిపోయిన రష్మిక..!



రష్మిక మందన్నా మరోసారి తన సహజమైన అందంతో అభిమానుల మనసులు దోచేసింది. మేకప్ లేకుండా, సంప్రదాయ చీరకట్టులో కనిపించిన ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గోల్డెన్ బ్రౌన్ చీర, నీలం రంగు బ్లౌజ్‌లో, సొగసైన వయ్యారంతో ఈ నేషనల్ క్రష్ స్టన్నింగ్ లుక్ ఇచ్చేసింది. సింపుల్ స్టైల్, హాయిగా చిరునవ్వుతో రష్మిక క్యాజువల్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ మరింత ఆకట్టుకుంది. ఈ ఫోటోలను రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, చివరి నిమిషంలో మేకప్, హెయిర్‌స్టైల్ అన్నీ తానే చేసుకోవాల్సి రావడంతో ఇలా అయ్యిందని సరదాగా చెప్పింది. తన ఫ్రెండ్ ఫోటోలు తీయడంతో, ఇది పూర్తిగా కాలేజీ రోజులను గుర్తుచేసేలా ఉందని చెప్పింది. సాధారణంగా ఫ్యాన్సీ అవుట్‌ఫిట్స్, ట్రెండీ లుక్స్‌తో కనిపించే రష్మిక.. ఈసారి సంప్రదాయ హంగులతో మెరిసిపోయింది. దిల్ రాజు ఫోటోలలో రష్మిక చూపించే మెలోడి కంటే, ఆమె హావభావాలే ప్రధాన ఆకర్షణగా మారాయి. ఎక్కడ చూసినా ముద్దుగా, క్యూట్‌గా కనిపించే ఈ భామ.. నలుపు రంగు గాజులతో, లేత జుంకాలతో పర్ఫెక్ట్ ట్రెడిషనల్ లుక్ ఇచ్చింది. కేవలం డ్రెస్ మాత్రమే కాదు, తన ఎక్స్‌ప్రెషన్స్ ద్వారా కూడా ఆమె అందాన్ని కొత్త ఎత్తుకు తీసుకెళ్లింది. చిరునవ్వుతో రష్మిక ఇచ్చిన ఫోటోలు అభిమానులను కట్టిపడేస్తున్నాయి. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ ఫోటోలు భారీ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇదే నీ బెస్ట్ లుక్, రష్మికా.. నువ్వు ఇలానే ఎప్పుడూ ఉండాలి, సింప్లిసిటీకి నువ్వే బెస్ట్.. అంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. రష్మిక అందానికి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ ఫాలోయింగ్ పెరిగిపోతుంది. ఇక అమ్మడు ఇటీవల యానిమల్ - పుష్ప 2 - ఛావా సినిమాలతో కెరీర్ బిగ్గెస్ట్ హిట్స్ ను సొంతం చేసుకుంది.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పై కఠినమైన చర్యలు తీసుకోండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు**




**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం సాయంత్రం శాఖధిపతులు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రజారోగ్యం సిబ్బంది లతో టెలికాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం పై కఠినమైన చర్యలు తీసుకోవాలని పూర్తిగా నిషేధించేటట్టు చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్లు తమ వార్డు పరిధిలో విస్తృతంగా పర్యటించి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మిన కొనిన వాడిన వారిపై కఠినమైన చట్టపరమైన శిక్షలు విధించాలని, శాఖధిపతులందరూ పర్యవేక్షించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై కఠినంగా వ్యవహరించాలని, ప్రజలకు, అమ్మేవారికి ప్రచార మాధ్యమాల ద్వారా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై సమాచారం అందించిన, ఇంకాను ప్లాస్టిక్ వినియోగం కనబడినచో చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎవరైనా వ్యాపారం చేసినచో వారిపై చట్టరీత్యమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. షాపులలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మినచో వాటిని సీజ్ చేసి చట్టరీత్యా భారీ జరిమానా విధించమని, పర్యావరణ హితమైన వస్తువులనే వాడాలని వారికి తెలియపరచాలని కమిషనర్ అన్నారు.

## జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

- మార్చి ఏడో తేదీన విజయవాడలో పార్టీ సన్నాహక సమావేశం
- క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ఆవిర్భావ సభను విజయవంతం చేస్తాం
- ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**విజయవాడ,మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 14 వ తేదిన పిఠాపురం నియోజకవర్గంలో చిత్రాడ ప్రాంతం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 12వ ఆవిర్భావ సభను ఘనంగా విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను గారు ఒక్క ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం నిమిత్తం ఈనెల ఏడో తేదీన విజయవాడ బందర్ రోడ్ విజయకృష్ణ సూపర్ బజార్ అమరావతి కన్వెన్షన్ నందు సాయంత్రం నాలుగు గంటలకు జనసేన పార్టీ సన్నాహక సమావేశం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎన్ టీ ఆర్ జిల్లా పార్టీ సన్నాహక సభకు పీఏసీ చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరవ్వుతున్నారని తెలిపారు. జనసేన పార్టీ బలోపేతం చేసే దిశగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఈ సభను విజయవంతం చేయడానికి పార్టీ భారీ ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. యావత్ భారతదేశం ఈనెల 14వ తేదీన పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నిర్వహించబోతున్న పార్టీ ఆవిర్భావ సభ కోసం ఎదురుచూస్తుందన్నారు. జనసేన పార్టీకి ఇది కీలక సభని ఈ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని జనసేన నాయకుల్ని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లాలో నియమించబడ్డ జనసేన పార్టీ ఆవిర్భావ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జిలో మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సిరిసిల్లలో దంత వైద్యుల ఆధ్వర్యంలో జరిగిన 2 కే రన్ ,వాకింగ్



**రాజన్న సిరిసిల్ల, మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణంలో గురువారం రోజున మార్చి 6 దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల శాఖ ఆధ్వర్యంలో దంత వైద్యుల దినోత్సవం జరుపుకోవడంతోపాటు, 2కె రన్ మరియు వాకింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ గాట్ వరకు జరిగింది. దంతసంబంధిత సమస్యలు మరియు నివారణ చర్యలపై సామాజిక ప్రజ్ఞను పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.దంత ఆరోగ్య సంరక్షణ మరియు దంత వ్యాధుల నివారణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి. రాజు, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎస్. సతీష్ కుమార్, జిల్లా కోశాధికారి డాక్టర్ డి. శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ దంతవైద్యులు డాక్టర్ చింతకింది విజయకుమార్, డాక్టర్ ఐల శివరామకృష్ణ కోయినేని రాజేందర్ డాక్టర్ గూడూరి రవీందర్, డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ పూర్ణ చందర్, డాక్టర్ గీత, డాక్టర్ కీర్తి, డాక్టర్ త్రిసంధ్య, డాక్టర్ లహరిడాక్టర్ ఆకాంక్ష, డాక్టర్ స్నేహ, ప్రముఖంగా పాల్గొన్నారు. జిల్లా మొత్తం నుండి దంతవైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో లోపం ఉండరాదు





**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పారిశుద్ధ్య నిర్వాహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్య శాఖ ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. సురేష్ బాబు, గురువారం ఉదయం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో, లీడ్ వర్కులతో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని లోడర్ పాయింట్ల వద్ద లోడర్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్ ( ఆంధ్రప్రదేశ్ కన్సిస్టంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) లో ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలిపారు. ఈ యాప్ లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం వచ్చిన కార్మికుల హాజరు, ఇంటి వద్దనే వ్యర్థాల సేకరణ, ఒక్క సానిటరీ సెక్రటరీకి ఎన్ని హౌస్ హోల్డ్స్ ఉన్నాయి, వారి వద్ద నుండి చెత్త సేకరణ నిత్యం జరుగుతుందా లేదా వంటి విషయాలను ఈ యాప్ లో పొందుపరచాలని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపీనాయక్, సానిటరీ సూపర్వైజర్లు, లీడ్ వర్కర్లు పాల్గొన్నారు.

### నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుముప్పు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగారం ఓల్డ్ విలేజ్ డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ



**కీసర, నాగారం, మార్చి,06:( వార్తా ప్రభ)**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీలో నూతనంగా ఆవిర్భవించిన నాగారం ఓల్డ్ విలేజ్ డివిజన్ పాస్టర్స్ ఫెలోషిఫ్ కమిటీ సభ్యులు, నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి నీ శాల్వతో సత్కరించి నూతన కమిటీని గూర్చి పరిచయం చేసుకున్నారు.ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవుల మరియు క్రైస్తవ సంఘాల సంక్షేమం కొరకు ఈ కమిటీ నీ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషం రాబోయే రోజుల్లో నా వంతు సాయం అన్నివేళలా మీకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బి.ఇజ్రాయిల్, వైస్ ప్రెసిడెంట్ కే శాంసన్,జనరల్ సెక్రెటరీ కె రాజేష్,జాయింట్ సెక్రెటరీ ఏ నరేష్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ జేమ్స్ రతన్, శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

### తన సివిల్ స్కోర్ పడిపోయిందని జిపి ట్రాక్టర్ ను తీసుకెళ్లిన మాజీ సర్పంచ్




**దంతాలపల్లి మార్చి 6(వార్తా ప్రభ)**మండలంలోని బిరి శెట్టి గూడెం గ్రామ మాజీ సర్పంచ్, గతంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ప్రభుత్వం సర్పంచుల ఆధీనంలో లోను సాంక్షన్ చేసి ట్రాక్టర్లను అందించడం జరిగింది. ఐదేళ్లలో ట్రాక్టర్ యొక్క కిస్తీలు పూర్తిగా కట్టకపోవడంతో, సర్పంచుల పదవీకాలం అయిపోయిన తర్వాత గత మూడు నెలలుగా కిస్తీ పెండింగ్లో ఉండడంతో, మాజీ సర్పంచ్ గుగులోత్ నెహ్రూ నాయక్ బ్యాంకులో లోన్ తీసుకోవడానికి వెళ్లగా తన సివిల్ స్కోర్ పడిపోయిందని దాని మూలంగా లోను రాదని బ్యాంక్ అధికారులు చెప్పడంతో, గురువారం మాజీ సర్పంచ్, గ్రామపంచాయతీ దగ్గర ఉన్న జిపి ట్రాక్టర్ తన ఇంటికి, తీసుకుపోవడం జరిగింది. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను తీసుకుపోవడం సరి కాదని పంచాయతీ కార్యదర్శి చెప్పినా కూడా వినిపించుకోకుండా అక్రమంగా ట్రాక్టర్ తన ఇంటి దగ్గర పెట్టుకోవడంతో, పంచాయతీ కార్యదర్శి మండల అధికారులకు ఫిర్యాదు చేసి అనంతరం పోలీస్ స్టేషన్లో మాజీ సర్పంచ్ పై ఫిర్యాదు చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి పత్రికకు తెలియజేశారు.

## రక్తదాన శిబిరం

**కామారెడ్డి, మార్చి 6(వార్తా ప్రభ)**కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరియు కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యవసరంగా బ్లడ్ అవసరం ఉన్నందున రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి 50 యూనిట్ల బ్లడ్ ఇవ్వడము జరిగినది. ఈ కార్యక్రమంలో సహకరించిన దానికి రిప్లై డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ ని మరియు వారి సభ్యులను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చైర్మన్ రాజన్న మరియు సెక్రటరీ బి. రఘుకుమార్ వారిని అభినందిస్తూ మన కామారెడ్డిలో బ్లడ్ లేక ఎవరు ప్రాణాన్ని ఎవరికీ ప్రాణహాని కాకూడదని అందుకు మీరందరూ సహకరిస్తూ మరియు కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా యువత ముందుకు వచ్చి సభ్యత్వాన్ని స్వీకరించ స్వీకరించాలని కోరారు దాంతో ఈరోజు కొత్తగా చేరిన పదిమంది సభ్యులను ప్రత్యేకంగా పేరు పేరునా

# ఇన్స్పైర్ మనక్ అవార్డులకు విశ్వభారతి విద్యార్థుల ఎంపిక



**పెడన,మార్చి 6 (వార్తాప్రభ) :** స్థానిక విశ్వభార తి హైస్కూల్ కు చెందిన వుమ్మిటి నాగ లలిత 10 వ తరగతి లంకె జగదీష్ వర్మ 8వ తరగతి అరిష్య 7వ తరగతి విద్యార్థులు ఇన్స్పైర్ మన క్ అవార్డులకుఎంపికయ్యారు. ఈ విషయాన్ని విశ్వభారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ గౌరీ ప్రసాద్ గురువారం నాడు స్థానిక విలేకరులకు తెలిపారు. భారత ప్రభుత్వ సైన్స్ & టెక్నాలజీ విభాగము వారు పెడన మండలం నుండి ఎంపిక చేసిన ప్రతి విద్యార్థికి రూ 10 వేలు వారి బ్యాంకు ఖాతా లో జమచేసి నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఏ గౌరీ ప్రసాద్ తెలిపారు. త్వరలో జరుగు జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ లో ప్రాజెక్ట్స్ ప్రదర్శిస్తారని ఆయన తెలిపారు.

# మానవతా సంస్థ వారీ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ..





**గుడివాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** మానవతా సభ్యుడు చందనా శ్రీనివాస రావు తల్లి గారైన సంపూర్ణమ దేవి గారు గురువారం మృతిచెందారు. ఈ క్రమంలో వారి కార్నియాలు సేకరించిన సందర్భముగా చందనా కుటుంభ సభ్యులుకు కుటుంబానికి ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ వారిచే సర్టిఫికెట్ అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ వైస్ ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, గంటా చంద్రశేఖర రావు తదితరులు మానవ సంస్థ మరొకసారి వారికి వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్నివ్వాలని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# పవన్ కళ్యాణ్ స్వయం ప్రకాశిత వ్యక్తి..

● కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు




**గుడివాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** పవన్ కళ్యాణ్ స్వయం ప్రకాశిత వ్యక్తి అని, జగన్‌రెడ్డి అహంభావంతో మాట్లాడిన మాత్రాన పవన్‌కళ్యాన్ వ్యక్తిత్వం భంగం కలదని, వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఏది అవసరమో తెలిసిన ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. చింత చచ్చిన పులుపు చావలేదని జగన్‌ను ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి కాదనీ, ఒక శక్తి అని, 100శాతం పోటీ చేసి గెలిచిన పార్టీ భారతదేశంలో ఒక్క జనసేన పార్టీ అన్నారు. ఎంతో మందిని అడ్డుపెట్టుకుని చివరకు బైబిల్‌ని అడ్డుపెట్టుకుని అధికారంలోకి వచ్చిన వ్యక్తి జగన్ అన్నారు. 2019లో ఓడిపోతే జగన్‌కు లాగా ఎవరిని విమర్శించలేదని ఆత్మపరిశీలన చేసుకున్నారన్నారు. కేవలం రాష్ట్ర ప్రయోజనాలను ఆశించి బిజేపి, తెలుగుదేశం పార్టీలతో జనసేన కలిపిన వ్యక్తి పవన్‌కళ్యాణ్ అని కొనియాడారు. ముఖ్యంగా భారతదేశంలో 100శాతం స్ట్రైక్ ఉన్నపార్టీ జనసేన అని నిరూపించారు. జగన్మోహన్ రెడ్డి నీకు లాగా పవన్ కళ్యాణ్ పరాన్న జీవి కాదు అది గుర్తుపెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు.

# 16మద్యం షాపులు లాటరీ ద్వారా కేటాయింపు




**కాకినాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కలెక్టరేట్ కాంపౌండ్ నందు గల వివేకానంద హాల్ నందు, ప్రభుత్వం వారు గీతకులాలకు సంబంధించి కాకినాడ జిల్లాకు కేటాయించిన (16) మద్యం షాపులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యములో లాటరీ నిర్వహించారు.మొత్తం (16) షాపులకుగాను (231) మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, మిగిలిన (229) మంది అభ్యర్థులకు లాటరీ నిర్వహించి వారి నుండి (16) షాపులకు (16) మంది అభ్యర్థులను ఎంపిక చేయడమైనది.

# మాజీ సివిల్ సప్లై మంత్రి అవినీతిపై విచారణ చెయ్యాలి : ఎమ్మెల్యే రాము

**గుడివాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** దుర్మార్గ వైకాపా పాలనలో పనికిమాలిన ఒక మాజీ మంత్రి సివిల్ సప్లై శాఖలో 5 వందల కోట్ల అవినీతికి పాల్పడ్డాడని.. అయినతో పాటు అప్పటి జాయింట్ కలెక్టర్, మిల్లర్లు కలసి చేసిన అవినీతిపై విచారణ జరపాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. అసెంబ్లీ సమావేశాలలో భాగంగా గురువారం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వైకాపా హయాంలో జరిగిన పిడిఎస్ బియ్యం అవినీతిని శాసనసభ దృష్టికి తెచ్చారు. 2019లో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆ పనికిమాలిన మంత్రి పెద్ద ఎత్తున తన అవినీతిని మొదలెట్టాడని ఆరోపించారు. అప్పటి జాయింట్ కలెక్టర్, మిల్లర్లతో కలిసి ఆ మాజీ మంత్రి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. కరోనా సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డుదారులకు తలో ఐదు కేజీల చొప్పున బియ్యం పంపిణీ మొదలుడితే.. కానీ పంపిణీ ప్రక్రియ ఎక్కడ సరిగ్గా జరగలేదన్నారు. ఉదాహరణకు గుడివాడ పట్టణంలో 40వేల కార్డులు ఉంటే వాటిలో 12వేల కార్డులకు మాత్రమే బియ్యం పంపిణీ చేశారు. పంపిణీ చేసింది కూడ కేంద్ర ప్రభుత్వం అందించిన ఐదు కిలోల బియ్యం మాత్రమే.. మిగతా బియ్యం మొత్తం ఎక్కడికి వెళ్ళినట్లు



వీటి అన్నింటిపై విచారణ చేయాలని ఎమ్మెల్యే రాము కోరారు. స్పందించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ లోతుగా అధ్యాయనం చేసి నివేదిక సభ ముందు ఉంచుతామనీ తెలిపారు.

# 'వైద్య నారాయణోహరిహి' డాక్టర్లకు సెల్యూట్..





**గుడివాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** జాతీయ డెంటల్ వైద్య దినోత్సవం సందర్భంగా వైద్యుల యొక్క సేవా గుణానికి సెల్యూట్ చేస్తూ.. సామాన్యులు, ప్రముఖులు మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ లైఫ్ పాటర్న్ సభ్యులైనటువంటి వాకర్. డాక్టర్. లింగం నాగేంద్రనాథ్, మలిరెడ్డి రవిలను దుశ్శాలువా, పూల బొకేలతో సత్కరించడం జరిగింది. తదుపరి మరో లైఫ్ పేటర్న్ సభ్యులైనటువంటి పొట్లూరి కామేశ్వరరావు 65వ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక పార్కులోని అన్నా క్యాంటీన్ నందు 450 మంది అన్నార్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, వాకర్స్ జిల్లా 204 ఎలెక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ కొలుసు లాలా లజపతిరాయ్, అర్జ ప్రసాద్, లింగం చిట్టిబాబు, బొప్పన కుటుంబరావు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, బ్రహ్మాజీ, సూర్యనారాయణ తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

**తారకరామా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. :** గురువారం దంతవైద్యుల దినోత్సవం సందర్భంగా తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ దంత వైద్యులు డా॥ లింగం నాగేంద్ర నాథ్, డా॥ రామచంద్ర రావు, డా॥ శ్రీ వల్లి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ ఫౌండర్ దండమూడి సీతారామస్వామి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో దంతవైద్య ఆవస్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పి నాంచారయ్య, వీరమాచనేని శైలజ, కేదారి రాఘవ, సనకా సుబ్బారావు, సి హెచ్. సుబ్రహ్మణ్యం, పుట్టి సతీష్, కొల్లా బత్తుల రామకృష్ణ, ఘంటా చంద్రశేఖర రావు, చిన్నం గంగాధరరావు తదితర సభ్యులు హాజరైనట్లు కార్యదర్శి బచ్చు రాధాకృష్ణ తెలిపారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా దోషులను కఠినంగా శిక్షించాలి

● శాసనసభలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**అమరావతి,మార్చి 6 (వార్తాప్రభ) :** గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పేదవాడికి అంద వలిసిన రేషన్ బియ్యాన్ని కాకినాడను కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు అక్రమంగా తరలించిన దోషులను కఠినంగా శిక్షించాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు గురువారం శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేదవాడికి అందవలసిన రేషన్ బియ్యాన్ని గత వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కలిసి లక్షల టన్నుల బియ్యాన్ని కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు తరలించి వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రజాధనాన్ని దోచుకున్నారని,సివిల్ సప్లై చైర్మన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తన కుటుంబ సభ్యులనే పెట్టుకుని మానస క్వాలిటీ ఎంటర్ప్రైజెస్ ద్వారా రేషన్ బియ్యంను ఇతర దేశాలకు తరలించారని,ప్రతిపక్ష పార్టీగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన గత పాలకులు స్పందించలేదని,తూతు మంత్రముగా కింద స్థాయిలో కొంత మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి జగన్ రెడ్డికి ద్వారంపూడి దోపిడీకి గత పాలకులు అధికారులు సహకరించారని,కాబట్టి గత వైసిపి ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా చేసుకొని ఇతర దేశాలకు



తరలించిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కుంభకోణంపై దర్యాప్తు చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గత పాలకులు చేసిన రేషన్ బియ్యం అక్రమ రవాణాపై లోతుగా దర్యాప్తు చేపట్టి దోషులను త్వరలోనే శిక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# చిన్న తిరుణాళ్ళ మహోత్సవం ను సమన్వయంతో విజయవంతం చేయండి

● అధికారులతో ఆర్డీఓ బాలకృష్ణ..



**పెనుగంచిప్రోలు, మార్చి 6 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో ది. 14.03.2025 నుండి 18.03.2025 వరకు జరుగు చిన్న తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా నందిగామ ఆర్డీవో అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం కు పసుపు కుంకుమ బండ్లు అనిగండ్లపాడు గ్రామం నుండి17 వతేది న 200 వందలు యడ్ల బండ్లు పై వచ్చు పసుపు కుంకుమ తీసుకోని వచ్చు బండ్లు వారు తీసుకోనవలసిన తగు జాగ్రతలు, సూచనలు చేశారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులు అందరూ సమన్వయం తో శ్రీ అమ్మవారి చిన్న తిరునాళ్ల మహోత్సవం ను దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆర్డిఓ బాలకృష్ణ వివరించారు.అనంతరం చిన్న తిరునాళ్ళు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పాలక మండలి కమిటీ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, (వాసు),పెనుగంచిప్రోలు మండలం తహసిల్దార్ శాంతిలక్ష్మి, నందిగామ ఏసిపి తిలక్, సిఐ వెంకటేశ్వర్లు, ఆలయ ఈఈ రమా, ఎంపిడిఓ శ్రీను, గ్రామ పంచాయితీ సెక్రటరీ శ్యామ్కుమార్ , ఎస్ ఐ. అర్జున్,సంబంధిత శాఖల అధికారులు,ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.సమావేశ వివరాలు డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణధికారి భూపతిరాజు వెంకట సత్య నాగ కిషోర్ కుమార్ మీడియా మిత్రులకు తెలిపారు.

# చేవేంద్రలో నూతన శివాలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

**పెడన,మార్చి 6 (వార్తాప్రభ) :** మండలం లోని చేవేంద్ర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా పార్వతీ సమేత చెన్న మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు నూతన ఆలయాన్ని నిర్మించారు. ఆలయానికి కనుల మిరమిట్లు గొలిపే విద్యుత్ దీపాల కాంతులతో ఆలయాన్ని శోభాయమానంగా భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. ఆలయం నందు ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ట, నవగ్రహాల ప్రతిష్ట, యాగశాల నిర్మాణం, నాగ బంధ వీరభద్ర స్వామి పుట్ట, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేసారు. మూడు రోజులపాటు జరిగాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు చలువ పందిళ్ళ నడుమ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామ వాస్తవ్యులు బ్రహ్మశ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి గారి చేత వేద పండితుల నడుమ ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ వారు పాత్రికేయ మిత్రులు సమావేశంలో తెలియజేశారు. 200 ఏళ్ల క్రితం నాటి చరిత్ర కలిగిన శివలింగాన్ని గో పూజ చేసి బయటకు తీసి శివలింగానికి 2023 ఆగస్టు 26వ తేదీ నుండి ఇప్పటివరకు ఆ శివలింగానికి అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అయితే గ్రామస్తులు, దాతల చేత స్వామివారికి ఒక మహోన్నతమైన ఆలయాన్ని నిర్మించాలని దృఢ నిశ్చయంతో ఆలయ పనులను ప్రారంభించి స్వామి వారి దేవస్థానం నందు విగ్రహాలను ప్రతిష్టించాలని నిశ్చయించుకున్నారు. ఈ స్వామివారి ఆలయాన్ని పూర్తి చేసి మూడు




రోజులపాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించి,విగ్రహాలను గ్రామ పురవీధులలో ఊరేగించి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేసి అనంతరం ఆదివారం రోజు 6 వేలమందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

# IMOTC కి ఎంపికైన కేకేఆర్ గౌతమ్ విద్యార్థి



**గుడివాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ వారు జనవరి 19వ తేదీన విజయవాడలో నిర్వహించిన మూడవ దశ పరీక్ష అయిన ఇండియన్ నేషనల్ మేథమెటిక్స్ ఒలింపియాడ్ (IMOTC) లో అత్యంత ప్రతిభ కనబరచి ఇంటర్నేషనల్ మేథమేటిక్ ల్ ఒలంపియాడ్ ట్రైనింగ్ క్యాంప్ (IMOTC) కి అర్హత సాధించాడు. ఆలిండియా లెవెల్ లో మొత్తం 69 మంది ఎంపిక అవ్వగా అందులో ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపిక కాబడిన ఒకే ఒక్క విద్యార్థి మా విద్యార్థి కావటం గర్వకారణం.. మే 8వ తేది నుండి మే 31వ తేది వరకు చెన్నై లో (IMOTC) ట్రైనింగ్ క్యాంపుకు అర్హత సాధించిన ఉజ్వల్ రామ్ కు ఫ్యాక్ ప్రిన్సిపల్ యమ్. రామిరెడ్డి అభినందనలు తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థి ఉజ్వల్ రామ్ ని స్కూల్ అకాడమిక్ ప్రిన్సిపల్ ఎమ్. సత్యారామ్, ప్రిన్సిపల్స్ పి.లక్ష్మి ప్రసాద్, కె. జ్యోతి, ఆర్. ప్రశాంతిలు స్కూల్ ఆవరణలో జరిగిన సభలో అభినందించారు.

# పవన్‌కళ్యాణ్‌ని విమర్శిస్తే.. రిటైర్మెంట్ తీసుకోవాల్సిందే..

● గుడివాడ జనసేన ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్




**గుడివాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** గురువారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో జగన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పైన చేసిన విమర్శలు ఖండిస్తూ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై జగన్ అనుచిత వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నాము. ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ అధికారం లోకి వచ్చాక ప్రజలకు మంచి చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేస్తూ గ్రామ స్వరాజ్యం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జగన్ చాలా రోజుల తర్వాత బయటకు వచ్చి నేను బ్రతికే ఉన్నానని మీడియా ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు 151 సీట్లు ఇచ్చి ముఖ్యమంత్రి ని చేస్తే ప్రజలను విస్మరించారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. పవన్ కళ్యాణ్‌ని అసెంబ్లీ లో ఎదుర్కొలేక జగన్ రెడ్డి భయపడుతున్నాడని, 11 సంవత్సరాలు పోరాడి, ఉద్యమాలు చేసి అసెంబ్లీ కి అడుగు పెట్టిన నాయకుడు పవన్ కళ్యాణ్, నీ లాగా లక్ష కోట్లు సంపాదించి అసెంబ్లీ లోకి రాలేదన్నారు. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదన్నారు. పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తే నువ్వు రిటైర్మెంట్ తీసుకొని వ్యవసాయం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మజ్జి శ్రీనివాస్ రావు, దుర్గారావు, షేక్ షరీఫ్, సాయన రాజేష్, గుండు వెంకట్రావు, వినోద్, సాయి కృష్ణ, భాను,వెంకటేష్, విజయ్, శిరీషా తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి పులివెందుల పులి కాదు.. పులివెందుల పిల్లి.. - జనసేన నేత సందు పవన్



**గుడివాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** జగన్ రెడ్డి పులివెందుల పులి కాదు. పులివెందుల పిల్లి.. అని జననేత సందు పవన్ విమర్శించారు. గురు వారం వారీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకు పరిమితం చేస్తూ జనం ఇచ్చిన తీర్పుకు వైసిపి అధినేత జగన్ కి మతిభ్రమించిందని.. అందుకనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై పిచ్చివాగుడు వాగుతున్నాడన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీకి కూడా రాకుండా రాజ్యాంగ విరుద్ధంగా ప్రతిపక్ష హోదా కావాలనుకోవడం పిచ్చితనం అవుతుందని వారన్నారు. వై నాట్ 175 అని విర్రవీగిన నీకు 11 స్థానాలకే పరిమితం చేయటం జగన్ పాలనకు నిదర్శనం అని అన్నారు. ఇకనైనా జగన్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని మరొకమారు పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యకర్తలు.. కొదమల గంగాధర్, పేర్ని జగన్, వీర మహిళా నాయకురాలు 30 ఇంచార్జ్ సీతాల సుభాషిని, గుడివాడ పట్టణ నాయకులు.. సయ్యద్ నజీర్, బురిడీ శాంతి నాయుడు, 7 వంగలపూడి రాము, రామిశెట్టి మురళీ, షేక్ రబ్బాని, కీర్తి దొరబాబు, చింత సతీష్, భాగ్య సుమంత్, మగశాల రాజా, సాయిన శ్రీనివాసరావు, సూరిశెట్టి రాజబాబు, సీతాల రామకృష్ణ, శివయ్య, పెద్దకాపు, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు.. వడ్డే గిరి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీహరి మృతి



**అమలాపురం,మార్చి 6 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్.శెట్టిబలిజి నాయకులు మట్టపర్తి శ్రీహరి అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఆయన మున్సిపల్ కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్రకు సోదరుడు ఆయన మృతదేహాన్ని ఇంటికి తీసుకురావడం జరిగిందని అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన మృతి పట్ల పలువురు శెట్టిబలిజి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, రాయవరం
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 3/2025 తేది. 06.03.2025.

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, రాయవరం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.17.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ. 1000/- |
| 2) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ. 1000/- |
| 3) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ. 1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- నందం మల్లీశ్వరి
సర్పంచ్
రాయవరం గ్రామ పంచాయితీ

సం/- ఉప్పాల వెంకటేశ్వరరావు
కార్యదర్శి
రాయవరం గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయితీ కార్యాలయం, చోడవరం
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 3/2025 తేది. 06.03.2025.

కృష్ణాజిల్లా, పెడన మండలం, చోడవరం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.17.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ. 1000/- |
| 2) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ. 1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- గజ్జల సుధ
సర్పంచ్
చోడవరం గ్రామ పంచాయితీ

సం/- ఆరిగ రవి
కార్యదర్శి
చోడవరం గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయితీ కార్యాలయం, నారికేడలవారిపాలెం
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 3/2025 తేది. 06.03.2025.

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, నారికేడలవారిపాలెం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.17.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ. 1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ. 1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- జంపన రమాదేవి
సర్పంచ్
నారికేడలవారిపాలెం గ్రామ పంచాయితీ

సం/- జరుగు సత్యనారాయణ
కార్యదర్శి
నారికేడలవారిపాలెం గ్రామ పంచాయితీ

# ఉత్సవ శ్రామికులకు చిరు సత్కారం



**పెడన,మార్చి 6 (వార్తాప్రభ) :** ఇటీవల బ్రహ్మపురంలో జరిగిన శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్మహోత్సవాలకు సంబంధించి ఉత్సవాలు దిగ్విజయంగా జయప్రదం చేయడంలో కీలకపాత్ర పోషించిన ప్రముఖులకు చిరు సత్కారం చేశారు. ఈ మేరకు బ్రహ్మపురంలోని శ్రీరామలింగ చౌడేశ్వరి ఆలయంలో జరిగిన జ్యోతిర్మహోత్సవాల జమ-ఖర్చుల సమావేశంలో ఇచ్చారు ఇందులో భాగంగా కమిటీని ఏకతాటిపై నడిపించి అనేక సూచనలు వారికి అనేక సూచనలు సలహాలు ఇచ్చి జయప్రదం కావడంలో కీలక పాత్ర పోషించిన బొడ్డు దీక్షనందుడు అలాగే ఉత్సవ కమిటీ కన్వీనర్ యక్కల శ్యామలయ్య ఉత్సవం మొత్తంలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచి భక్తులను ఆకట్టుకునే విధంగా చెత్త చదారంతో నిండి ఉన్న పార్కును సైతం ఒక కళాఖండం గా తీర్చిదిద్ది చలువ పందిర్లను జనాకర్షణగా వైభవోపేతంగా డెకరేట్ చేయడంలో కీలక సూత్రధారి అయిన పూజెస్విని ఫ్లవర్ డెకరేషన్ అధినేత పేరిశెట్టి శ్యామలయ్య ఆయన అనుచరుడు పేరక ఓం కుమార్ లకు పురవీధులను మున్సిపల్ సిబ్బందితో ఎప్పటికప్పుడు శుభ్రపరచ డంలో ప్రథమ స్థానంలో నిలిచిన యక్కల శ్యామలయ్య ఉత్సవాల మొత్తంలో అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చిన బుద్దే నాగమల్లేశ్వరరావు వీరి సేవలను ఉత్సవ కమిటీ సభ్యులు గుర్తించి వారికి దుశ్యాలవాలను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మపురం పేట పెద్దలు పిచ్చుక కోటేశ్వరరావు పులి సాంబశివరావు ఉట్ల వాసుదేవరావు ఓంకారం బల్ల గురూ వార్త పైడేశ్వరరావు యర్ర లింగం బొడ్డు ఆనందరావు బొడ్డు అమర్ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాలయాల పునర్నిర్మాణ శంకుస్థాపనలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే



**నందిగామ,మార్చి 6 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ సుఖ శ్యామలాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నాలుగు మూలల ఉన్న శ్రీ రామేశ్వర, శ్రీ సోమేశ్వర, శ్రీ భీమేశ్వర మరియు శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి ఉపాలయాల పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.గురువారం జరిగిన ఈ కార్యక్రమం లో వంశపారపర ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్, అర్చక పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతలతో కలసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు గారిచే దాదాపు 300 సంవత్సరాల క్రితం నిర్మించబడిన శ్రీ సుఖ శ్యామలాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చాలా ప్రసిద్ధిగాంచినదని ఈ దేవాలయమునకు నాలుగు మూలల శ్రీ రామేశ్వర, శ్రీ సోమేశ్వర, శ్రీ భీమేశ్వర మరియు శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి ఉపాలయాలు ఉన్నాయని జీర్ణోద్ధరణలో భాగంగా పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషదాయకమని తెలియజేశారు. అనంతరం అర్చక పురోహితులు వేద పండితులు సౌమ్య ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మొక్కనాటిన అంగన్వాడీ బాలిక



**పెడన,మార్చి 6 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవము ఈనెల 8 వతేదీన జరుగుతున్న నేపథ్యంలో గురివిందగుంట గ్రామంలో అంగన్వాడీ బాలిక గురువారం నాడు మొక్కనాటింది.ఆ మొక్కకు ఆపాప పేరు అయిన దక్షిత శ్రీ అని నామకరణం చేసారు. ఎంపీపీ రాజులపాటి వాణి ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ కల్పవల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మొక్క రక్షణ బాధ్యతను తాము తీసుకుంటామన్నారు.

# లక్ష్మీపురం సాయిబాబా ఆలయంలో అన్న సమారాధన



**కృత్తివెన్ను,మార్చి 6 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని లక్ష్మీపురం లాకు సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో భక్తులకు గురువారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న బాబా ఆలయంలో ప్రతి గురువారం దాతల సహకారంతో సుమారు 55వారాలుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అందే రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పులగం రామకృష్ణారావు, శైలజారాణి దంపతుల కుమార్తె పెళ్లి రోజు సందర్భంగా కోరుకొల్లు వాస్తవ్యులు చెన్నం శెట్టి రామకృష్ణ భవాని దంపతుల ధన సహాయంతో అన్న సమారాధన కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య షిరిడి సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో ముఖ్యమైందని, అలాంటి అన్నదానం కార్యక్రమాన్ని దాతల సహకారంతో 55 వారాలుగా నిర్వహిస్తున్నందుకు ఆలయ కమిటీ సభ్యులకు దాతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రత్తయ్యను ఘనంగా సత్కరించారు.ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.భక్తులు పెద్ద ఎత్తున బాబాను దర్శించుకుని, అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సేవా కమిటీవారు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభావంగా 16 రోజుల పండుగ



**పెనుగంచిప్రోలు, మార్చి 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో 16 రోజుల పండుగను గురువారం వైభవంగా నిర్వహించారు ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు పరాంకుశం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమాలను శాస్త్రవేత్తంగా నిర్వహించారు పెద్ద సంఖ్యలో భక్తులు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

# అడ్డూరి శ్రీరామ్ జన్మదిన వేడుకలను జరుపుకున్న బిజెపి నాయకులు




**నందిగామ,మార్చి 6 (వార్తాప్రభ) :** స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బిజెపి అడ్డూరి శ్రీరామ్ జన్మదిన మహోత్సవం సందర్భంగా నియోజకవర్గ భాజపా కన్వీనర్ తొలికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, పట్టణ అధ్యక్షులు. మునగంటి కామేశ్వరరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు,గంటా వెంకట్రావు, ఊటుకూరి సత్యనారాయణ గుప్తా. తులసి కృష్ణ,కొత్త సాంబశివరావు, బుర్ర వెంకట్రావు,గోనెల సత్యనారాయణ, కటుకూరు సుందర్రావు, వీసం రాఘవ, మురుమూరు శివ, రమేషు,అక్కి స్వామి, మల్లెల కృష్ణ,కొల్లిపర గోపాలకృష్ణ,రామకృష్ణ కుమారి,రాయల్ ఆదిలక్ష్మి,పబ్బతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 72వ శ్రీరామ కోటి మహోత్సవాలు



**నందిగామ,మార్చి 6 (వార్తాప్రభ) :** పట్టణం లోని 72 వ శ్రీరామ కోటి మహోత్సవ కార్యక్రమమును గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్థానిక నందిగామ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయం లో శ్రీ శృంగేరి శ్రీ విరూపాక్ష శ్రీ పీఠాధిపతులు జగద్గురు శ్రీ గంభీరానంద భారతి మహాస్వామి గారితో కలిసి రామాలయంలో ఏర్పాటుచేసిన వివిధ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కౌన్సిలర్ ఏచూరి రత్నకుమారి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ నగర సమగ్రాభివృద్ధికి సత్వర డీపీఆర్‌లు..

- విస్తృత ప్రజాప్రయోజన మౌలిక వసతుల పనులపై ప్రత్యేక దృష్టి
- రహదారుల విస్తరణ, సుందరీకరణ పనులకూ ప్రాధాన్యం
- అభివృద్ధి పనుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ రహదారులు
- కాలువ కట్టల సుందరీకరణ, వాకింగ్ ట్రాక్‌లు, ఫుడ్‌కోర్టుల ఏర్పాటుకూ చర్యలు
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు



**విజయవాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖద్వారమైన విజయవాడ నగర అవసరాలకు తగ్గట్లు ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన సవివిర ప్రాజెక్టు నివేదికల (డీపీఆర్) రూపకల్పనపై వివిధ శాఖల అధికారులు కృషిచేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబుతో కలిసి రహదారులు, భవనాలుబీ విజయవాడ నగరపాలక సంస్థ, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. విజయవాడ తూర్పు, పశ్చిమ, మధ్య నియోజకవర్గాల పరిధిలో భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. మహానాడు రోడ్డు నుంచి నిడమానూరువరకు ఫ్లైఓవర్‌తో పాటు తొలిదశలో గన్నవరం నుంచి మెట్రో కారిడార్ పనులు పూర్తయితే విజయవాడ మరింత శరవేగంగా అభివృద్ధి పథంలో పయనించనున్న నేపథ్యంలో ఆ పనులు పూర్తయ్యేలోపు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేయాల్సిన ప్రత్యామ్నాయ మార్గాలపై మ్యాపుల ఆధారంగా చర్చించారు. భవిష్యత్తులో ఎలాంటి ట్రాఫిక్ సమస్య ఎదురుకాకుండా ఏర్పాటు చేయాల్సిన పార్కింగ్ స్థలాలు, వంతెనలు, జంక్షన్ల అభివృద్ధి, ప్రత్యామ్నాయ రహదారులు, రహదారుల అనుసంధానం తదితరాలపైనా చర్చించారు. రివర్‌బండ్ సుందరీకరణ, హిల్స్ రెయిలింగ్, కాళేశ్వరరావు మార్కెట్ జంక్షన్ సుందరీకరణ, గాంధీ హిల్ అభివృద్ధి, కేదారేశ్వరరావుపేట-టన్నెల్ రహదారి విస్తరణ, చిట్టినగర్ జంక్షన్ సుందరీకరణ, వాటర్ ఫౌంటెయిన్‌తో సితార జంక్షన్ సుందరీకరణ, టన్నెల్-గొల్లపూడి 200 అడుగుల రహదారి సుందరీకరణ, కృష్ణలంక కట్ట సుందరీకరణ, వాక్‌వేలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ అంశాలకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి.. యుద్ధప్రాతిపదికన ప్రతిపాదనలు, అంచనాలు, డీపీఆర్‌లు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అర్బన్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూడీఎఫ్), పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ (పీపీపీ) ప్రాజెక్టుల ద్వారా నగర అభివృద్ధికి తీసుకోవాల్సిన సత్వర చర్యలపై సమావేశంలో చర్చించారు.

**పార్కుల అభివృద్ధీ కీలకం:** నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించేందుకు వీలుగా ఉన్న పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త పార్కులనూ అందుబాటులోకి తేవాల్సిన అవసరముందని సమావేశంలో పేర్కొన్నారు. కెనాల్ వెంబడి చిన్నచిన్న పార్కులను అభివృద్ధి చేసి, హరితమయ వాతావరణంలో చిన్న ఫుడ్‌కోర్టులు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. విపత్తు నిర్వహణ ప్రణాళికలో భాగంగా మూడు నియోజకవర్గాల పరిధిలో సైక్లోన్ సెంటర్ల ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, వీఎంసీ సూపరింటెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్టులు) సి.సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ పార్లమెంట్ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలి : కలెక్టర్

- టి జె పి యస్ కళాశాల లో జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు



**గుంటూరు,మార్చి 6 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలను టి జె పి యస్ కళాశాల లో నిర్వహించడం జరుగుతుందని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూత్ పార్లమెంట్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ యస్ నాగ లక్ష్మి ఆవిష్కరణ చేశారు.భారతదేశ అభివృద్ధి లో యువత బాగస్వామ్యం కావాలని, యువత మేధాశక్తి ని ఉపయోగించి ప్రపంచం లో కెల్లా మన దేశాన్ని ప్రథమ స్థానంలో ఉండే విధంగా చేయాలని, ఈ ఈ యూత్ పార్లమెంట్ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయి నోడల్ అధికారిగా జాతీయ సేవా పథకం జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్(టీజెపియస్ కళాశాల )ని మరియు నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి ని ప్రభుత్వం నియమించినట్లు చెప్పారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, యన్ టి ఆర్ జిల్లా ల నుండి 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎవరైనా ఈ యూత్ పార్లమెంట్ పోటీలలో పాల్గొనవచ్చని, ముందుగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మై భారత్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని తరువాత ఒక్క నిమిషం నిడివి కలిగిన "వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ "అనే అంశం పైన వీడియో చేసి మార్చ్ 9 వ తేది అర్ధరాత్రి 11-59 సమయం లో పు మై భారత్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తెలియచేశారు. వీళ్లందరిని స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయిలో ఎంపిక జరుగుతుందని,తరువాత ఈ ఐదు జిల్లాల నుండి ఎంపికైన వాళ్ళకి జిల్లా స్థాయిలో టి జె పి యస్ కళాశాల, గుంటూరు లో 150 విద్యార్థులకు పోటీ ఉంటుందని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో "వన్ నేషన్, వన్ ఎలక్షన్ :పేవింగ్ ది వే ఫర్ వికసిత్ భారత్" అనే అంశం పై 3 నిముషాలు మాట్లాడాలని యువత ఈ గొప్ప అవకాశాన్ని యువత అందరూ తప్పనిసరిగా వినియోగించుకుని మన దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని పేర్కొన్నారు.యూనివర్సిటీ ప్రొఫెసర్లు, వివిధ కళాశాల ల అధ్యాపకులు,ఐదు(గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణ, యన్టీఆర్ )జిల్లాల యన్ యస్ యస్ అధికారులు,యూత్ నాయకులు,నెహ్రూ యువ కేంద్రం అధికారులు, ఇతర అధ్యాపకులు, సామాజిక కార్య కర్తలు ఈ పోటీలు గురించి యువత కు అవగాహన కలిగించి ఎక్కువ సంఖ్యలో పాల్గొనే లా చూడాలని చెప్పారు. సందేహాల కోసం డాక్టర్ జె వి సుధీర్ కుమార్( గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం కార్యక్రమం నిర్వహణ మరియు యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి )9849854221,కిరణ్మయి దేవిరెడ్డి 9177753393 ( గుంటూరు నెహ్రూ యువ కేంద్రం యూత్ అధికారి ) ల ను సంప్రదించాలని తెలియచేశారు.

# టిడిపి కార్యకర్త షేక్ బాషా కు ఘన నివాళి



**పెనుగంచిప్రోలు, మార్చి 6 (వార్తాప్రభ) :** మండలకేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో గత సంవత్రం రోడ్డు ప్రమాదం చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ బాషా ముదటి వర్ధం తి ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల. సీతారామయ్య, మాజీ జెడ్ పీ టీ సి లు గజ్జి. కృష్ణ మూర్తి,కాకాని శ్రీనివాసరావు,మాదినేనీ వెంకట్రావు,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి, సుదీర్ బాబు, కొత్తపల్లి, సతీష్ కుమార్, బొల్లం, లింగయ్య,ముళ్లగిరి, రాంబాబు,మహమ్మద్ అజాద్,స త్యం బాబు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188